AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY








epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily

గురువారం 17, ఏప్రిల్ 2025 | సంపుటి : 15 సంచిక : 174 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్




# వర్సిటీ భూములపై సర్కార్‌కు చెంపదెబ్బ

- కంచగచ్చబౌలి భూములపై సుప్రీం సీరియస్
- సుప్రీం మార్గదర్శకాలు విస్మరించి చెట్ల నరికివేతపై ఆగ్రహం
- ఆ భూముల్లోనే తాత్కాలిక జైలు నిర్మించి అధికారులను వేస్తాం
- నాలుగు వారాల్లో పునరుద్ధరణ నివేదిక సమర్పించాలని ఆదేశం
- స్టేటస్‌కో కొనసాగుతుందని వెల్లడి...
- విచారణ మే 15కు వాయిదా

వివరాలు 2లో..

# దేశంలోనే అత్యుత్తమ పనితీరు..

## తెలంగాణ పోలీసులకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

దేశంలోనే అత్యుత్తమ పనితీరు కబరుస్తూ.. తెలంగాణ పోలీసు శాఖ అగ్రస్థానంలో నిలిచినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రశంసించారు. తెలంగాణ పోలీసు శాఖకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కోటి కంటే ఎక్కువ జనాభా ఉన్న 18 రాష్ట్రాల్లో పోలీసింగ్ విషయంలో తెలంగాణ పోలీసు శాఖ మొదటి స్థానంలో నిలిచినట్లు 'ఇండియా జస్టిస్ రిపోర్ట్-2025 తేల్చింది. ఈ నివేదికను టాటా ట్రస్ట్, సెంటర్ ఫర్ సోషల్ జస్టిస్, కామన్ కాజ్ వంటి ప్రఖ్యాత సంస్థలు రూపొందించాయి. ఇందులో తెలంగాణ పోలీసులకు గొప్ప గుర్తింపు దక్కడం వారి కృషికి దక్కిన గౌరవమని, ఈ ఘనత రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దేశంలో నే అగ్రస్థానంలో నిలిచినందుకు సీఎం రేవంత్ రెడ్డి యావత్ పోలీసు సిబ్బందికి ట్వీట్ ద్వారా అభినందనలు తెలిపారు. శాంతి భద్రతలు కాపాడడం, నేరాల ను నియంత్రించడం, నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసుల నమోదులో పారదర్శకత చూపడం ద్వారా తెలంగాణ పోలీసులు రాష్ట్రంలో శాంతి, న్యాయం నిలబెట్టడంలో విజయవంతమయ్యారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాజీలేని కర్తవ్య నిర్వహణతో పో లీసులు ప్రజల్లో నమ్మకాన్ని పెంచారని, ప్రజాపాలనలో ఈ విజయం పోలీసు శాఖ సమిష్టి కృషి ఫలితమని ముఖ్య మంత్రి అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో మ రిన్ని ఇలాంటి విజయాలను తెలం గాణ పోలీసులు సాధించాలని సీఎం ఆకాంక్షించారు.



# సీనియర్ అధికారి స్మితాకు పోలీసుల నోటీసులు

వివరాలు 2లో..



# నీటి కరువుకు కాంగ్రెస్‌దే బాధ్యత

వివరాలు 2లో..

# సుప్రీం తీర్పును స్వాగతించిన బిఆర్ఎస్

## ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలన్న కేటీఆర్



వార్త 2లో

# సుప్రీం తదుపరి సిజెగా జస్టిస్ బిఆర్ గవాయ్

## సిఫారసు చేసిన కొలీజియం

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :



భారత సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తి గా జస్టిస్ బీఆర్ గవాయ్ నియమితులయ్యారు. కొలీజియం సిఫారసుల మేరకు ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ గవాయ్ పేరును ప్రతిపాదించారు. వచ్చే నెల 13న జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీ కాలం ముగియనుండటంతో ఆయన స్థానంలో కొత్త ప్రధాన న్యాయమూర్తిని ప్రకటించారు. జస్టిస్ గవాయ్ మే 14న సీజేఐగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. కాగా డీవై చంద్రచూడ్ పదవీ విరమణతో ప్రస్తుత సీజేఐ సంజీవ్ ఖన్నా 2024 నవంబర్‌లో ప్రమాణస్వీకారం చేశారు. గవాయ్ పూర్తిపేరు భూషణ్ రామకృష్ణ గవాయ్. ఆయన 1960 నవంబర్ 24న అమ్రా వతిలో జన్మించారు. 1985 మార్చి 16న బార్‌లో సభ్యుడిగా చేరారు.



# నేటి నుంచి భూభారతి అవగాహన సదస్సులు

- నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టుగా అమలు
- ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రారంభించనున్న పొంగులేటి

వివరాలు 2లో..

ధరణి స్థానంలో తీసుకుని వచ్చిన తెలంగాణ భూ భారతి కార్యక్రమం గురువారం నుంచి నాలుగు మండలాల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలు కానుంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న భూభారతి పైలట్ ప్రాజెక్టు రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో ప్రారంభించనున్నారు.

# దేశాన్ని లూటీ చేసిన నెహ్రూ కుటుంబం

- దేశాన్ని అవినీతమయంగా చేశారు
- కాంగ్రెస్ హయాంలోనే నేషనల్ హెరాల్డ్ కేసు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపాటు

వివరాలు 2లో..

నెహ్రూ కుటుంబం దేశాన్ని లూటీ చేసిందని.. అంతేకానీ.. దేశానికి ఆ కుటుంబం ఏం చేయలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఆ క్రమంలో దేశాన్ని అవినీతిమయంగా మార్చిన విషయం మనం చూస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే నేషనల్ హెరాల్డ్ కేసు వచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీతోపాటు- ఆ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై మంత్రి జి.కిషన్ రెడ్డి మరోసారి నిప్పులు చెరిగారు.



వార్త 2లో

# నేడు ఇడి కార్యాలయం ముందు ధర్నా

## పిసిసి చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్

హైదరాబాద్ అక్షిత ప్రతినిధి :

సోనియా, రాహుల్‌లపై ఇడి కేసులకు నిరసనగా టీ-పీసీసీ ఆధ్వర్యంలో గురువారం ఈడీ కార్యాలయం వద్ద ధర్నా చేయనున్నట్లు చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ వెల్లడించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ వైఖరిని నిరసిస్తూ.. రేపు ఉదయం 10 గంటలకు ఈడీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ ధర్నాకు దిగనున్నట్లు- తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ..ఈడీ ఛార్జిషీట్లలో సోనియా, రాహుల్ పేర్లను కక్ష పూరితంగా చేర్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# 15 మందితో గద్దర్ అవార్డుల జ్యూరీ కమిటీ

## ఛైర్‌పర్సన్‌గా జయసుధ నియామకం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :



తెలుగు సినిమా రంగాన్ని ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల జ్యూరీ కమిటీకి ఛైర్‌పర్సన్‌గా నటి జయసుధను ఎంపిక చేశారు. నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు నిర్ణయం కూడా తీసుకుంది. ఈ క్రమంలో 15 మంది సభ్యులతో జ్యూరీ ఏర్పాటైంది. అవార్డుల కోసం దరఖాస్తు చేసిన నామినేషన్లను ఈ నెల 21 నుంచి జ్యూరీ పరిశీలించనుంది. జయసుధ, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్‌లతో సమావేశమైన ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజు నామినేషన్లను నిష్పక్షపాతంగా పరిశీలించాలని సూచించారు. ఎంపిక ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని కోరారు.

గచ్చిబౌలి భూములపై వీడియో షేర్

# సీనియర్ అధికారి స్మితాకు పోలీసుల నోటీసులు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ స్మితా సబర్వాల్‌కి రాష్ట్ర పోలీసుల నుంచి నోటీసు అందింది. దీనికి కారణం స్మితా సబర్వాల్ సామాజిక మాధ్యమాల్లో కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల అడవి ధ్వంసానికి సంబంధించిన ఓ ఏఐ రూపొందించిన చిత్రం షేర్ చేయడమే. ఈ చిత్రం మార్చి 31న 'సోషల్ మీడియా హ్యాండిల్ నుంచి షేర్ చేయబడింది. ఇది మష్రూమ్ రాక్ వద్ద బుల్‌డోజర్లు, వాటిని చూస్తున్న నెమలి, జింక లాంటి జంతువులతో జిబ్లి స్టైల్‌లో రూపొందించబడినదిగా ఉంది. హైదరాబాద్ విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న కంచ గచ్చిబౌలి ప్రాంతాన్ని చిత్రంలో చూపించారు. ఈ విషయమై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ హబీబుల్లా ఖాన్ మాట్లాడుతూ.. భారతీయ నాగరిక సురక్షా సంహిత లోని సెక్షన్ 179 ప్రకారం స్మితా సబర్వాల్‌కు నోటీసు జారీ చేసినట్లు– తెలిపారు. అయితే, నోటీసులో పేర్కొన్న విషయాలను ఇప్పుడే బయటపెట్టలేమని స్పష్టం చేశారు. సెక్షన్ 179 ప్రకారం కేసును దర్యాప్తు చేస్తున్న పోలీసు అధికారి, సంబంధిత వ్యక్తులను స్టేట్‌మెంట్ ఇవ్వాలంటూ స్టేషన్‌కు హాజరయ్యేలా పిలిచే అధికారం కలిగి ఉంటాడు. ఈ నిబంధనల ఆధారంగానే స్మితాకు నోటీసు పంపినట్లు– తెలుస్తోంది. పర్యావరణ పరిరక్షణకు సంబంధించి ప్రజా చైతన్యాన్ని కలిగించే భాగంలో ఉన్న ఒక అధికారికి నోటీసు రావడం పట్ల అధికారులపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏఐ చిత్రాన్ని షేర్ చేయడం వల్ల నేరపూరిత చర్యలకు దిగడమేంటన్న ప్రశ్నలు కూడా తెరపైకి వచ్చాయి.

# నీటి కరువుకు కాంగ్రెస్‌దే బాధ్యత

మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

వేసవి నేపథ్యంలో రాష్ట్రంలోని పలుచోట్ల భూగర్భజలాలు తగ్గడం, నీటి ఎద్దడి పెరగడంపై మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ నేత హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఇన్నాళ్లు సాగు నీళ్ల కోసం రైతుల గోస పడితే.. ఇప్పుడు తాగు నీళ్ల కోసం ప్రజల ఘోష పడాల్సి వస్తుందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో పొలాలు తడారిపోతున్నాయని.. ప్రజల బతుకులు ఎడారి అయిపోతున్నాయని ఆవేదన చెందారు. కాంగ్రెస్ నాయకులు ముందుచూపు లేమి, నిర్లక్ష్యంతో ప్రాజెక్టులో నీళ్లు ఒడిసిపట్టలేదని.. చెరువులు నింపలేదని, భూగర్భ జలాలు పెంచలేదని హరీశ్‌రావు తెలిపారు. ఇప్పుడు మిషన్ భగీరథ ద్వారా నీళ్ళు సరఫరా చేయడం లేదని అన్నారు. కేసీఆర్ ఇంటింటికీ నల్లాలు ఏర్పాటు– చేసి తాగు నీళ్లిస్తే, రేవంత్ రెడ్డి కనీసం ఆ పథకాన్ని కొనసాగించలేక పోతున్నాడని విమర్శించారు. ఉమ్మడి పాలన నాటి బిందెలు, డ్రమ్ములు మళ్లీ రోడ్లపై కనిపిస్తున్నాయని తెలిపారు. తెలంగాణ ఆత్మగల్ల పాలకుడికి, తెలంగాణ ప్రయోజనాలు పట్టని పాపాత్ముడికి ఉన్న తేడా ఇది అని వివరించారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు, ఇది కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కృత్రిమ కరువు అని హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి పాలనావైఫల్యం తెచ్చిన ప్రజల క'న్నీటి' కరువు అని అన్నారు. ఇకనైనా, ముఖ్యమంత్రి, మంత్రులు అబద్దాల ప్రవాహాన్ని పారించడం మానేసి, ప్రజల ఇళ్లకు తాగు నీటిని పారించాలని ఎక్స్ వేదికగా సూచించారు.

# సుప్రీం తీర్పును స్వాగతించిన బిఆర్‌ఎస్

ఇప్పటికైనా పద్దతి మార్చుకోవాలన్న కేటీఆర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

కంచె గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు ఆదేశాలను భారత రాష్ట్ర సమితి స్వాగతం తెలిపింది. ఇది ప్రభుత్వానికి గుణపాఠం కావాలని అన్నారు. కంచ గచ్చిబౌలిలో ధ్వంసం చేసిన అడవులను పునరుద్ధరించాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను స్వాగతిస్తున్నట్లు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు రాష్ట్ర చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్‌కు వన్యప్రాణులను కాపాడాలంటూ ఆదేశాలు ఇవ్వడం గొప్ప విజయమని పేర్కొన్నారు.. వన్యప్రాణుల పట్ల, పర్యావరణ పరిరక్షణకు పాటుపడే ప్రతి ఒక్కరికి దక్కిన విజయం అంటూ పేర్కొన్నారు. గొంతులేని మూగజీవాల కోసం, చెట్ల కోసం, పర్యావరణం కోసం అండగా నిలబడిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు. సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన కేంద్ర సాధికారిక కమిటీ ఇచ్చిన సిఫార్సులను కూడా భారత రాష్ట్ర సమితి స్వాగతిస్తున్నదని పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలిని ప్రైవేట్ పార్టీకి తాకట్టు పెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వ వ్యవహారంలో ఆర్థిక అవకతవకలు జరిగే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేసిన కేంద్ర సాధికారిక కమిటీ– మా పార్టీ వాదనను బలపరుస్తున్నదని తెలిపారు. కంచ గచ్చిబౌలి భూముల తాకట్టు– విషయంలో పదివేల కోట్ల రూపాయల అవినీతికి రేవంత్ రెడ్డి పాల్పడ్డారని చేసిన ఆరోపణలను పునరుద్ఘాటించారు. అడవుల పట్ల, వన్యప్రాణుల పట్ల రేవంత్ రెడ్డి నెంబర్ వన్ విలన్‌గా మారాడని విమర్శించారు. పర్యావరణ విధ్వంసానికి... పర్యావరణ హత్యకు పాల్పడి తప్పించుకోలేరనే కనీస సోయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇకనైనా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు సీఎం రేవంత్ రెడ్డి తనను తాను మోసం చేసుకున్న విషయాన్ని అర్థం చేసుకుని పర్యావరణ విధ్వంసం ఆపాలని కోరారు.

# నేటినుంచి భూభారతి అవగాహన సదస్సులు

నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టుగా అమలు

ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రారంభించనున్న పొంగులేటి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

: ధరణి స్థానంలో తీసుకుని వచ్చిన తెలంగాణ భూ భారతి కార్యక్రమం గురువారం నుంచి నాలుగు మండలాల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలు కానుంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న భూభారతి పైలట్ ప్రాజెక్టు రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో ప్రారంభించనున్నారు. ములుగు జిల్లా వెంకటాపురం, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డిలోని లింగంపేట, నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని ఖాజీపురంలో భూ భారతి పైలట్ ప్రాజెక్టు ప్రారంభించనున్నారు.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని మద్దూర్ మండలం ఖాజీపురంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాజెక్టు ప్రారంభించనున్నారు. అలాగే.. వికారాబాద్ జిల్లా పుడూరు గ్రామంలో జరిగే భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొననున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న భూ భారతి చట్టం అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, రెవెన్యూ అధికారులు పాల్గొననున్నారు. ఏప్రిల్ 17 నుంచి జూన్ 2 వరకు భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులు నిర్వహించనుంది ప్రభుత్వం. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఒక ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం ఇది. దీని ప్రయోజనం రాష్ట్రంలో భూ నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించడం , రైతులకు, పర్యావరణానికి అనుకూలంగా భూముల వినియోగాన్ని ప్రోత్సహించడం. ఈ కార్యక్రమం, తెలంగాణలో భూముల రిజిస్ట్రేషన్, భూమి చట్టాలు, ఆస్తి హక్కుల పునరుద్ధరణ వంటి ముఖ్యమైన అంశాలను కవర్ చేస్తుంది. భూ భారతి కార్యక్రమం ద్వారా, ప్రభుత్వమే భూముల ఖాతాలు, రికార్డులను సరికొత్తగా సృష్టించి వాటి మాలికల హక్కులను సులభంగా ప్రజలకు అందించేందుకు సహాయపడుతుంది. అంతేకాకుండా, ఇది రైతులకు భూములపై అనువైన పర్యవేక్షణను, కరెంట్ పొదుపు, పర్యావరణ పరిరక్షణ అంశాలు వంటి వాటిపై అవగాహన కూడా పెంచుతుంది.

# వర్సిటీ భూములపై సర్కార్‌కు చెంపదెబ్బ

కంచగచ్చబౌలి భూములపై సుప్రీం సీరియస్

సుప్రీం మార్గదర్శకాలు విస్మరించి చెట్ల నరికివేతపై ఆగ్రహం

ఆ భూముల్లోనే తాత్కాలిక జైలు నిర్మించి అధికారులను వేస్తాం

నాలుగు వారాల్లో పునరుద్ధరణ నివేదిక సమర్పించాలని ఆదేశం

స్టేటస్‌కో కొనసాగుతుందని వెల్లడి...

విచారణ మే 15కు వాయిదా

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

కంచ గచ్చిబౌలి భూముల అంశంపై సుప్రీంకోర్టులో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. చెట్ల నరికివేతపై రేవంత్ సర్కార్‌పై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. చెట్లు కొట్టేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి నిలదీశారు. సీఎస్‌ను కాపాడాలని అనుకుంటే.. వంద ఎకరాలను ఎలా పునరుద్ధిస్తారో చెప్పాలని అన్నారు. దీనిపై నాలుగు వారాల్లో ప్రణాళిక సిద్ధం చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి విచారణను మే 15వ తేదీకి వాయిదా వేశారు. అప్పటి వరకు స్టేటస్ కో కొనసాగుతుందని అన్నారు. కంచ గచ్చిబౌలి భూముల అంశంపై జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా చెట్లు కొట్టివేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి ప్రశ్నించారు. దీనికి ప్రభుత్వ తరఫున లాయర్ స్పందిస్తూ జామాయిల్ తరహా చెట్లు–, పొదలను అనుమతి తీసుకునే తొలగించామని తెలిపారు. అందుకు చెట్ల నరికివేతపై సమర్థించుకోవద్దని జస్టిస్ బీఆర్ గవాయి ఆగ్రహం వ్యక్తం చేశారు. 1996లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం అనుమతులు తీసుకున్నారో లేదో చెప్పాలన్నారు. వారంతపు సెలవుల్లో మూడు రోజుల్లో చెట్లు కొట్టాల్సిన తొందర ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. మీరు చెట్లు కొట్టడం వల్ల అక్కడ జంతువుల మీద కుక్కలు దాడి చేస్తున్నాయని.. ఆ వీడియోలను చూసి ఆందోళనకు గురయ్యామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అవసరమైతే 2400 ఎకరాల్లో ఒక్క చెట్టు కూడా కొట్టకుండా ఆదేశాలివ్వాల్సి వస్తుందని తెలిపారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఊరుకోమని జస్టిస్ గవాయి హెచ్చరించారు. భూముల మార్టిగేజ్‌తో తమకు సంబంధం లేదని.. చెట్ల నరికివేత గురించే తాము మాట్లాడుతున్నామని చెప్పారు. కంచ గచ్చిబౌలిలో అడవులు లేవని వాదిస్తే.. అదే ప్రాంతంలో జైలు కట్టి అందులోనే అధికారులను పెట్టాల్సి ఉంటుందని జస్టిస్ బీఆర్ గవాయి హెచ్చరించారు. చెట్లు కొట్టేసే ముందు అనుమతి ఉందా లేదా అన్నదే ముఖ్యమని తెలిపారు. అనుమతులు లేకుండా చెట్లు– కొట్టేసినందుకు సీఎస్ సహా అధికారులు జైలుకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. సీఎస్‌ను కాపాడాలనుకుంటే.. వంద ఎకరాలను ఎలా పునరుద్ధిస్తారో చెప్పాలన్నారు. పునరుద్ధరణ ఎలా చేస్తారు? ఎంతకాలంలో చేస్తారు? జంతు జాలాన్ని ఎలా సంరక్షిస్తారో స్పష్టంగా చెప్పాలని ఆదేశించారు. దీనిపై నాలుగు వారాల్లో ప్రణాళిక ఫైల్ చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణలో వాల్టా చట్టం అమలులో ఉందని, దాని ప్రకారం స్వయం అనుమతులుగా ప్రభుత్వం వ్యవహరించిందని అమికస్ క్యూరీ సుప్రీంకు వివరించారు. పర్యావరణాన్ని కాపాడటానికి మేము ఇక్కడ ఉన్నాం. అధికారుల అనుమతి లేకుండా ఎన్ని చెట్లను నరికివేశారో అనే ఆందోళన మాత్రమే ఉంది. చెట్లను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలి. మేము బుల్డోజర్ ఉనికి, 100 ఎకరాల అడవిని తొలగించడం గురించి మాత్రమే ఆందోళన చెందుతున్నాం. మీరు నిర్మించాలనుకుంటే, మీరు అనుమతులు తీసుకొని ఉండాలి అని జస్టిస్ అన్నారు. 2004 నుంచి ఈ భూముల వ్యవహారం, కోర్టుల్లో ఉన్న పరిస్థితి, తర్వాత చుట్టుపక్కల జరిగిన అభివృద్ధి, ఐటి పార్కు, ఇతర ప్రాజెక్టులకు సంబంధించిన వివారలను కోర్టుకు చెప్పారు. అయితే వంద ఎకరాల్లో జరిగిన నష్టాన్ని ఎలా పూడ్చాలన్న విషయం పైనే మేము దృష్టి సారించాలని అంటున్నామని జస్టిస్ గవాయ్ అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఏమైనా చేస్తాం.ఆ భూముల్లో ఉన్న జంతుజాలాన్ని ఎలా సంరక్షిస్తారో చెప్పాలన్నారు. ఆర్టికల్ 142 కింద పర్యావరణ పరిరక్షణ కోసం ఏమైనా చేస్తాం. పునరుద్ధరణను అడ్డుకునే ప్రయత్నం చేస్తే, మీ అధికారులను తాత్కాలికంగా జైలుకు పంపిస్తాం అని కఠినంగానే అన్నారు. 100 ఎకరాల్లో జరిగిన నష్టం కారణంగా ప్రభావితమైన వన్యప్రాణులను రక్షించేందుకు అవసరమైన తక్షణ చర్యలను పరిశీలించి, అమలులోకి తీసుకురావాలని తెలంగాణ వన్యప్రాణి సంరక్షణాధికారిని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. పునరుద్ధరణ ఎలా చేస్తారు, ఎంత కాలంలో చేస్తారు, జంతు జలాన్ని ఎలా సంరక్షిస్తారో స్పష్టంగా చెప్పాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం ఆదేశించింది. నాలుగు వారాల్లో ప్రణాళిక ఫైల్ చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది ధర్మాసనం. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో స్టేటస్ కో కొనసాగించాలని ఆదేశాల్లో పేర్కొంది. తదుపరి విచారణను మే 15కు సుప్రీం కోర్టు వాయిదా వేసింది.

# దేశాన్ని లూటీ చేసిన నెహ్రూ కుటుంబం

దేశాన్ని అవినీతమయంగా చేశారు

కాంగ్రెస్ హయాంలోనే నేషనల్ హెరాల్డ్ కేసు

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపాటు

న్యూఢిల్లీ అక్షిత ప్రతినిధి :

నెహ్రూ కుటుంబం దేశాన్ని లూటీ చేసిందని.. అంతేకానీ.. దేశానికి ఆ కుటుంబం ఏం చేయలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఆ క్రమంలో దేశాన్ని అవినీతిమయంగా మార్చిన విషయం మనం చూస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే నేషనల్ హెరాల్డ్ కేసు వచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీతోపాటు– ఆ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై మంత్రి జి.కిషన్ రెడ్డి మరోసారి నిప్పులు చెరిగారు. బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ హయాంలో బొగ్గు, హెలికాప్టర్, బోఫోర్స్ కుంభకోణాలు లాంటివి ఎన్నో జరిగాయన్నారు. ఆ క్రమంలో జరిగిన మరో పెద్ద కుంభకోణమే నేషనల్ హెరాల్డ్ అని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్య్ర సమరయోధులు నేషనల్ హెరాల్డ్ స్థాపిస్తే.. దానిని దొడ్డి దారిన సోనియా, రాహుల్ గాంధీలకు చెందిన రియల్ ఎస్టేట్ కంపెనీకి తరలించారని విమర్శించారు. ఈ వ్యవహారంపై దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ధర్నా చేయడం సిగ్గు మాలిన చర్య అని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు. 2012లో నేషనల్ హెరాల్డ్ ఆస్తులపై దర్యాప్తు జరపాలంటూ సుబ్రమణ్య స్వామి పిటిషన్ వేశారన్నారు. అందులోభాగంగా సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై ఆయన కేసు వేశారని తెలిపారు . అయినా.. కాంగ్రెస్ పార్టీ ఎందుకు ధర్నాలు చేస్తుందని ఆయన సందేహం వ్యక్తం చేశారు. వీరికి భయపడి కేసులు వెనక్కి తీసుకోవాలా? అని పార్టీని సూటిగా ఆయన ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై దేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సైతం దర్యాప్తు జరపాలని చెప్పిందని గుర్తు చేశారు. చేసిన తప్పులకు చెంపలు వేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలకు ఆయన సూచించారు. ప్రజలను తప్పుదారి పట్టించడంతోపాటు ఈడి కార్యాలయాల ముందు ధర్నా చేయడం మానుకోవాలని వారికి హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ చేసిన కుంభకోణాలను ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ధర్నా చేయడమంటే ప్రజాస్వామ్యాన్ని, సుప్రీంకోర్టు, హైకోర్టును తప్పుపట్టడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కేసులు ఎందుకు వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఆయన డిమాండ్ చేశారు. చట్టానికి వీరేమైనా చుట్టాలా అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఎందుకు ధర్నా చేస్తున్నారంటూ మండిపడ్డారు. తప్పు జరగలేదని కాంగ్రెస్ పార్టీ భూకయిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కేసు కొట్టేయాలంటూ సుప్రీంకోర్టు,హైకోర్టు ఎందుకు వెళ్ళారని ఆయన ప్రశ్నించారు. ఇలా వెళ్లడం రాజ్యాంగబద్ధమైన సంస్థలను అవహేళన చేయడమేనని పేర్కొన్నారు. సోనియా, రాహుల్ గాంధీలు దేశం కోసం చేసిన పనులు కావన్నారు. వీరు బహిరంగ అవినీతికి పాల్పడ్డారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. మరోవైపు నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ పేర్లను ఛార్జిషీట్‌లో ఈడీ పెట్టింది. ఈ కేసును ఏప్రిల్ 25వ తేదీన విచారణ జరపనున్నట్లు– ప్రత్యేక కోర్టు స్పష్టం చేసింది. అయితే ఇదే కేసులో ప్రియాంక గాందీ భర్త, వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాను ఈడీ ప్రశ్నించిన కొన్ని గంటలకే సోనియా, రాహుల్ గాంధీ పేర్లను ఛార్జిషీట్‌లో ఈడీ చేర్చడం గమనార్హం.

# అక్రమ వసలదారులకు ట్రంప్ బంపర్ ఆఫర్

స్వీయ బిష్కరణ పథకం అందచేస్తామని ప్రకటన

విమాన ఖర్చులతో పాటు, దారి బత్తెం ఇస్తామని వెల్లడి

వాషింగ్టన్, అక్షిత ప్రతినిధి :



అక్రమ వలసదారులను దేశం నుంచి పంపించేందుకు ఇన్నాళ్లూ కఠిన నిబంధనలు అమలు చేస్తూ వచ్చిన అమెరికా ప్రభుత్వం.. తాజాగా వారికి ఓ బంపర్‌ఆఫర్ ఇచ్చింది. ఎవరైతే స్వచ్ఛందంగా అమెరికా వీడి తమ స్వదేశానికి వెళ్లిపోతారో.. వారికి విమాన టికెట్లతో పాటూ కొంత ఆర్థిక సాయం కూడా చేయబోతున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఓ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. అమెరికా నుంచి బయటికి పంపించడంపై దృష్టి సారించినట్లు చెప్పారు. అమెరికాలోని వలసదారులపై డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ దేశం విడిచివెళ్లేవారికి విమాన ఛార్జీలు, స్టైఫండ్‌ను అందిస్తున్నట్లు– చెప్పారు. ఈ సందర్భంగా యాంకర్ ట్రంప్‌కు ఓ వీడియో చూపించారు. ఓ వ్యక్తి 20 ఏళ్ల క్రితం చట్టవిరుద్ధంగా అమెరికాకు వచ్చాడని, ప్రస్తుతం అతికి పిల్లలు కూడా ఉన్నారని ఆ వీడియో సారాంశం. తాను ఓటు వేయలేకపోయినా, తాను ట్రంప్‌కు మద్దతు ఇచ్చేవాడినని ఆ వ్యక్తి తెలిపారు. ఈ వీడియో చూసిన ట్రంప్.. ఇలాంటి వ్యక్తిని తమ దేశంలో ఉంచుకోవాలని అనుకున్నట్లు– చెప్పారు. ఇలాంటి వారి వల్ల ఎలాంటి ప్రమాదం ఉండదని కూడా చెప్పారు. వలసదారులను దేశం నుంచి పంపించడమే తమ ప్రథమ లక్ష్యమని, అయితే వారు ఉండడానికి అర్హులని తేలితే.. తిరిగి వెనక్కి తీసుకురావడానికి కూడా అనుమతి ఇస్తామని హామీ ఇచ్చారు. స్వీయ బహిష్కరణకు తుది ఉత్తర్వులు పొంది కూడా 30 రోజులు దాటి అమెరికాలో నివసిస్తున్న వారికి రోజుకు 998 డాలర్లు జరిమానాగా విధిస్తామని అమెరికా ప్రభుత్వం హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా స్వీయ బహిష్కరణ వల్ల కలిగే ప్రయోజనాలను అధికారులు వివరించారు. స్వతహాగా దేశాన్ని విడిచిపెట్టి వెళ్లడం వెళ్లాలనేకునే వారికి సాయం అందిస్తామని చెప్పారు. తమ దేశాలకు వెళ్లే క్రమంలో చార్జీలను భరించలేకపోతే.. సబ్సిడీ విమాన సర్వీసుకు కూడా అర్హులవుతారని అధికారులు పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుంది సన్న బియ్యం





## – లబ్ధిదారులతో కలిసి భోజనం చేసిన మంత్రి జూపల్లి

**ఆర్మూర్ అక్షిత ప్రతినిధి :**

ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారుడు లక్కారం తవ్వన్న ఆయన ఉమ్మడి కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు సహపంక్తి భోజనం చేశారు.ఈ సందర్భంగా మంత్రి లబ్ధిదారుడి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ అడిగారు. ఆధునిక సమాజంలో ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని, మీ లాంటి ఉమ్మడి కుటుంబాలను చూడటం,మీతో కలిసిభోజనం చేయడం సంతోషంగా ఉందన్నారు.ఉమ్మడి కుటుంబాల కలయిక వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుందని,ఎన్నో సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని చెప్పారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ.పేద, సామాన్య ప్రజల కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తోందని అన్నారు.గతంలో రేషన్ దుకాణాల ద్వారా దొడ్డు బియ్యం పంపిణీ చేస్తుండగా వాటిని చాలామంది లబ్ధిదారులు తినేందుకు విముఖత చూపుతూ ఇతరులకు విక్రయించేవారని, సన్నబియ్యం మార్కెట్‌లో కొనుక్కుని తిరేవారన్నారు. ప్రభుత్వంపై భారం పడుతున్నా పేద సామాన్య ప్రజలు కడుపునిండా తినేందుకు సన్నబియ్యం పంపిణీ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు,ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినయ్ రెడ్డి, బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి,ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ అహ్మద్,అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం శ్రీకాంత్ రెడ్డి,ఇతర,అధికారులు, పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాలే లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్టు





**వరంగల్, అక్షిత బ్యూరో:**

రద్దీ ప్రాంతాల్లో పార్కింగ్ చేసివున్న దిచక్ర వాహనాలే లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్న నిందితుడుని హసన్‌పర్తి పోలీసులు అరెస్టు చేసారు. నిందితుడి నుండి సుమారు 10లక్షల విలువ గల 18 ద్విచక్ర వాహనాలతో పాటు ఒక సెల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని పట్టుకొని చోరీకి గురైన వాహనాలను తిరిగి స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమ్, ఏసిపి తిరుమల్, హసన్‌పర్తి ఇన్స్‌స్పెక్టర్ చేరాలు, ఎస్.ఐలు దేవేందర్,రవి, సిద్దయ్యలు, ఏఏఓ సల్మాన్ పాషా, హెడ్ కానిస్టేబుల్ వివేకనంద, కానిస్టేబుళ్ళు క్రాంతికుమార్, తిరుపతయ్య, భరత్‌కుమార్, దేవేందర్, మహేందర్, రమేష్,పూర్ణచారీ, రాజ్‌కుమార్, సొమన్న, ధనుంజయ, నాగరాజు ,నవీన్‌లను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అభినందించారు.

# లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**ఆర్మూర్ అక్షిత ప్రతినిధి:**

ఆర్మూర్ మండలం గోవింద్ పేట్, గ్రామానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు,ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ రెడ్డి,సహకారంతో ఇటీవలే పెళ్లి లు జరిగిన అమ్మాయిల తల్లిదండ్రులకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను మంజూరు చేసింది అట్టి చెక్కులను కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ గ్రామ ఉపసర్పంచ్ బండమీది గంగాధర్,క్షత్రియ కళ్యాణ మండపంలో లబ్ధిదారులకు అందజేశారు.

# న్యాయవాది కిషోర్ పై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :**



సూర్యాపేట కు చెందిన న్యాయవాది మంతాపురం కిషోర్ పై దాడిచేసిన ఉగ్గం బుచ్చిరాములు మరియు ఆయన కుమారు డిని చట్టప్రకారం శిక్షించాలని బార్ అసోషియేషన్. మాజిఅధ్యక్షుడు నూకల సుదర్శన్ రెడ్డి , న్యాయవాదులు వసంత సత్యనారాయణ పిళ్లై, బాణాల విజయ్ కుమార్ లు అన్నారు. స్థానిక ఏరియా ఆసుపత్రి వద్ద వారుమీడియాతో మాట్లాడుతూ అడ్వకేట్ కిషోర్ తనకు చెందిన భూమి పిల్లలమర్రి శివారు గాంధినగర్ వద్ద సర్వే నంబర్ 409,410 లో వున్న భూమి వద్దకు సర్వేయర్ వచ్చాడన్న విషయం తెలుసుకుని, బుధవారం నాడు భూమిదగ్గరకు వెళ్లి తనకు ముందస్తుగా నోటీసు ఇవ్వకుండా ఎలా సర్వే చేస్తారని ఎమ్మార్వోకు మరియు పోలీసులకు తెలియజేశారని అన్నారు. ఈ సందర్భంగా నోటీసు ఇచ్చిన తరువాతనే సర్వే చేస్తామని ఎమ్మార్వో మరియు పోలీసులు వెళ్లిపోయారని, తరువాత బుచ్చిరాములు మరియు కొందరు వ్యక్తులు కలిసి అడ్వకేట్ కిషోర్ పై దాడులు చేసి గాయపరిచారని వారు అన్నారు. తనతో పాటు 40 మంది పేదలకు చెందిన భూములను పరిరక్షణ కోసం అడ్వకేట్ కిషోర్ భూమి దగ్గరకు వెళితే భౌతిక దాడులకు పాల్పడడం దుర్మార్గపు చర్యగా వారు తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థ లో చట్టప్రకారం న్యాయస్థానం ద్వారా భూ వివాదాలుపరిష్కరించుకోవాలని, దానికి బదులుగా దాడులకు పాల్పడే వారిపై పోలీసులు కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్,చేశారు.ఈకార్యక్రమంలో అడ్వకేట్ లు మాంద్ర మల్లయ్య, వీరేష్ నాయక్, అబ్దుల్ లతీఫ్, కంచర్ల సతీష్, రాచకొండ యాదగిరి, సందీప్, రాధాకృష్ణ, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావును కలిసిన వరంగల్ జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయూ)నూతన యూనియన్ నాయకులు

## జర్నలిస్టుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది

**వరంగల్, అక్షిత బ్యూరో:**

డెబ్బై ఏండ్ల చరిత్ర కలిగిన ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ సహకారంతో తెలంగాణ రాష్ట్ర యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ కమిటి వరంగల్ జిల్లా శాఖ ఎన్నికల్లో నూతనంగా గెలిచిన కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు శ్రీరాం రాంచందర్ ఆధ్వర్యంలో జనరల్ సెక్రటరీ మట్టా దర్గా ప్రసాద్ సమన్వయం లో గురువారం ఓసిటీ లోని క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ ని మర్యాదపూర్వకంగా కలిసారు. నూతన కార్యవర్గ సభ్యులు ఆయనకు బోకే ఇచ్చి అభినందనలను స్వీకరించారు.నూతనంగా ఎన్నికైనా కమిటీకి మాజీ ఎంఎల్‌సీ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జిల్లాలో జర్నలిస్టులు ఎదురొంటున్న సమస్యలపై మంత్రి కొండా సురేఖ సహకారం తో పరిష్కించాలని ఆయనకు విజ్ఞప్తి చేసారు .అధ్యక్షులు శ్రీరాం రాంచందర్. జనరల్ సెక్రటరీ మట్టా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యంగా వరంగల్ తూర్పులో జర్నలిస్టుల సమస్యలు అంతా ఇంతా కాదని వారి సమస్యల్లో అతి ముఖ్యంగా అంతా సిద్దంగా ఉన్నా డబుల్ బెడ్ రూమ్‌ల పై దృష్టి సారించాలని అధ్యక్షుడు శ్రీరామ్ రామచందర్ విజ్ఞప్తి చేయగా కొండా మురళీధర్ రావు సానుకూలంగా స్పందించారు. త్వరలో సమస్యలకు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం నూతనంగా ఎన్నికైనా అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి ,వైస్ ప్రెసిడెంట్ లు జన్ను స్వామి,కూర్ణ వెంకటేశ్వర్లు,సహాయ కార్యదర్శి బొమ్మగాని సతీష్ గౌడ్,చింతనూరి రాజు లతో పాటు కార్యవర్గ సభ్యులు ఎండి బాబర్, ఎండి అక్రమ్, ఎండి హుస్సేన్ పాషా, యూనియన్ సభ్యులు కందుల శ్రీధర్, కుక్కమూడి గణేష్, సిద్దోజు నితీష్, దైనంపెల్లి చైతన్య,పారిజాతం సంతోష్ కుమార్,బాలాజీ, రమేష్ పెంచకం నరసయ్య. పాలడుగుల సురేందర్,మహేష్,బొల్లు రమేష్ లకు కొండా మురళి శుభాకాంక్షలు తెలిపారు.



# నష్టపోయిన నీర్నెంల గ్రామ రైతులను ఆదుకోవాలి

## జిల్లా అధికార యంత్రాంగం క్షేత్రస్థాయి పరిశీల చేయాలి

## పంట నష్టాన్ని అంచనా వేసి ఎకరాకు 30000 రూపాయలు అందివ్వాలి

## రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

నీర్నెంల గ్రామంలో వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను పంటలను వెంటనే ఆదుకోవాలని, జిల్లా అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన చేసి పంట నష్టం అంచనా వేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం- సిపిఎం ఆధ్వర్యంలో వడగండ్ల వర్షంతో ధ్వంసమైన వరి పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి కోతకొచ్చిన వరి పంట నిన్న నీర్నెంల గ్రామంలో ఏకదాటిగా కురిసిన వడగాండ్ల వానకు సుమారుగా 250 ఎకరాల వరిపంట నష్టం జరగగా పెట్టిన అప్పు చేసి పెట్టుబడులకు పెట్టి ఇప్పుడు దిక్కు తోచని స్థితిలో ఉన్నారన్నారు. వెంటనే జిల్లా అధికార యంత్రాంగం నీర్నెంల గ్రామంలో పంట పొలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి పంట నష్టాన్ని అంచనా వేసి ఎకరాకు 30వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల కార్యదర్శి, మాజీ సర్పంచ్ బోయిని ఆనంద్,జిల్లా కమిటి సభ్యులు బలగూరి అంజయ్య,మాజీ వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్తదితర నాయకులు పాల్గొనగా పంట నష్టపోయిన రైతులు బండ జగన్మోహన్ రెడ్డి,కడారి వెంకన్న, బోయిని రామచంద్రం, మునుగోటి అంతయ్య, కొత్త రామచంద్రం, బోయిని మాధవి, ఆవుల అశోక్, ఆవుల అంజయ్య, కొత్త ఉపేందర్, ఆవుల మల్లేష్, చల్లమళ్ళ యాదయ్య, ముత్యాల నర్సింహ, ఆవుల లక్ష్మినారాయణ, కొత్త గణేష్, కొత్త సత్తయ్య, ఆవుల యాదయ్య, ఆవుల మురళి, సర్వి ఎల్లయ్య, సర్వి వెంకటయ్య తదితర రైతుల వరి పంట నష్టపోయింది అని తెలిపారు.





# పాలక ప్రభుత్వాలు ఉపాధి కల్పనలో విఫలం

## ఉపాధి లేక యువత చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారు

## – గడ్డం వెంకటేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా టాక్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ పై అదేవిధంగా ప్రభుత్వాలు యువతకు ఉపాధి అవకాశాలు నిరుద్యోగాన్ని రూపుమాపాలని ఏడు రోజులపాటు సాగుతున్న డివైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర రెండవ రోజు మంగళవారం రామన్నపేట మండలం యెల్లంకి గ్రామంలో కొనసాగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ పాల్గొని మాట్లాడుతూ అధికారంలో ఉన్న ప్రభుత్వాలు డ్రగ్స్ గంజాయిని నివారించడంలో, ఆన్లైన్ బెట్టింగులను రద్దు చేయడంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో చిన్న చూపు చూస్తున్నారు అని అప్పుడప్పుడు నివారణ చర్యలు తప్ప దీర్ఘకాలిక చర్యలు చేపట్టడంలో విఫలమయ్యారని వారు అన్నారు. అనేక మంది యువత ఉపాధి అవకాశాలు లేక ఉద్యోగాలు లేక గ్రామాలలో ఆన్లైన్ బెట్టింగులకు డ్రగ్స్ గంజాయికి అలవాటు పడి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకొని కుటుంబాలకు భారంగా మారుతున్నారని ప్రభుత్వాలు చేయవలసిన పనిని డివైఎఫ్ఐ చేస్తుందని వారు అన్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా మారుమూల గ్రామాలకు కూడా గంజాయి డ్రగ్స్ పాకిందని దీనిపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టి దీర్ఘకాలిక నివారణ చర్యలు చేపట్టి డ్రగ్స్ గంజాయిని నిర్మూలన కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. డ్రగ్స్ ,గంజాయి నిర్మూలనకు ప్రభుత్వాలు నిరంతర అవగాహన సదస్సులు దీర్ఘకాలిక కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అనేక మంది నిరుద్యోగులు గ్రామాలలో ఉపాధి అవకాశాలు లేక ఉంటున్నారని వారికి ప్రభుత్వాలు ఉపాధి అవకాశాలు కల్పించకపోవడంతో చెడు అలవాటులకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వారు అన్నారు. జిల్లావ్యాప్తంగా ఏడు రోజుల



పాటు సాగుతున్న యువ చైతన్య సైకిల్ యాత్రకు మద్దతు తెలుపాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్పిఆర్డి జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్ డివైఎఫ్ఐ జిల్లా సహయ కార్యదర్శి కవిడే సురేష్, , జిల్లా కమిటీ సభ్యులు, దుబ్బాక జగన్, శానగొండ రాము,ఎండి సోహెల్ , బండారు శ్రవణ్, జోకు మహేష్, రామన్నపేట మండల కార్యదర్శి మెట్టు శ్రవణ్ వెల్లంకి గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు కర్రె సంతోష్ కన్నబోయిన రాజలింగం , తాటిపాముల మహేష్ తాటిపాములగిరి బండ్ల పవన్ కళ్యాణ్ తాటిపాముల ఉదయ్ తాటిపాముల నవీన్ తాటిపాముల చిన్న నవీన్ కన్నబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# భారతీయ రైతును రక్షించేదెవరు?

**భారత వ్యవసాయ రంగ ప్రగతిలో జాతీయ వ్యవసాయ పరిశోధనా మండలి, ప్రాంతీయ వ్యవసాయ విశ్వవిద్యాలయాల పాత్ర కీలకం. వాటిలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఒకటి. దానిని రైతు ఉద్యమ నాయకుడు, అఖిల భారత కిసాన్ సభ మొదటి కార్యదర్శి అయిన ఆచార్య ఎన్.జి.రంగా పేరు మీద మార్పు చేసుకొన్నాం. అటువంటి అనేక మంది రైతు నాయకుల స్ఫూర్తితో, రైతు వ్యవసాయాన్ని రక్షించుకోవాలని లక్ష్యంగా పెట్టుకొన్నాం. దేశం సాధించిన హరిత, క్షీర, నీలి విప్లవాలకు దోహద పడిన మానవ వనరు-విద్య విస్తరణ పరిశోధనకు తగినట్లుగా-రూపొందించుకొంటున్నాం. దానికి జాతీయ, అంతర్జాతీయ గుర్తింపుగా అనేక పురస్కారాలు లభించాయి.**




స్వపరిపాలన మొదటి దశలో కేవలం 50 మిలియన్ టన్నులున్న తిండి గింజల ఉత్పత్తిని మూడు నాలుగు దశాబ్దాల కాలంలో ఐదారు రెట్లు పెంచుకోవటానికి దోహదపడ్డాం. అదే విధంగా పాలు, చేపలు, గుడ్లు, మాంసం, పండ్లు, కూరగాయల ఉత్పత్తులు పెరిగే సాంకేతికాల్ని అభివృద్ధి చేశాం. దేశం ఆహార భద్రతకు చేరగలిగింది. అయితే, 1990 నుండి మన వ్యవసాయం మరో మలుపు తిరిగింది. కేవలం ఉత్పత్తులపై కేంద్రీకరించిన ఫలితంగా, వ్యవసాయ వనరులు దిగజారాయి. ముఖ్యంగా మన కుటుంబ వ్యవసాయానికి కీలకమైన సన్న-చిన్న కారు రైతులు ప్రతికూల స్థితికి నెట్టబడ్డారు. పర్యావరణ పరంగా, ప్రజారోగ్య రక్షణ పరంగా నష్టపోతూ వస్తున్నాం. ప్రపంచ స్థాయి సంస్థలు క్రోడీకరించిన అంశాల్ని గుర్తించి, వ్యవసాయ పరంగా మార్పులు చేసుకోవాలనే స్థితికి వచ్చాము. లేకుంటే జరుగుతున్న పరిణా మాలు మనల్ని మళ్లీ ఆహార భద్రత లేని దేశంగా మార్చే దశలోకి వస్తామని గుర్తించాము. 2013లో మనం చేసుకొన్న 'ఆహార హక్కు చట్టం' నీరు కార్చే స్థితిలోకి వచ్చిందా? అని గందరగోళం వైపు నెట్టబడ్డామా? దీనికి ప్రపంచ వాణిజ్య సంస్థ (గాట్) తెచ్చిన, మేధోపర హక్కు నియమాలు (ఐ.పి.ఆర్) వ్యవసాయాన్ని కూడా ప్రభావితం చేశాయి. భారత దేశానికి అనువైన కుటుంబ వ్యవసాయం బదులుగా ఐరోపా, అమెరికా, జపాన్, ఇజ్రాయిల్ కార్పొరేషన్ల వ్యవసాయాన్ని మనం కూడా అమలు చెయ్యాల్సిన స్థితికి నెట్టబడ్డాం. వ్యవసాయం ముఖ్య మానవ వనరైన సన్న చిన్నకారు రైతులు, దిన కూలీలు నిరుద్యోగులుగా మారుతున్న దశ మొదలయ్యింది. పంటల విత్తనాలు కంపెనీల గుత్త సొమ్ముగా మారాయి. అలాగే వ్యవసాయ రసాయనాలు, ఇతర ఉపకరణాలు అత్యంత 'ఖరీదుగా' మారాయి. పంటల ఉత్పత్తి పెట్టుబడులు అనూహ్యంగా పెరిగాయి. ఈ పరిణామాల్ని గుర్తించిన కొందరు వ్యవసాయ రంగ అనుభవ నేపథ్యమున్న వారు 'మన కోసం మనం' అనే డా.వర్గీస్ కురియన్ తాత్వికతను ముందుకు తెచ్చే ప్రయత్నం 2012లో గుంటూరు జిల్లాలో మొదలెట్టారు. ముఖ్యంగా పంట విత్తనాలపై హక్కు రైతుకు వుండాలని రైతులు తక్కువ పెట్టుబడితో సాగు వైపు మరలే విధంగా పరిశోధనా రంగం, విస్తరణ శాఖలు పని చేయాలని ఉద్యమాన్ని మొదలెట్టారు. ప్రాంతీయంగా గుంటూరు ప్రకాశం, కృష్ణా, ఖమ్మం జిల్లాల పత్తి రైతుల్ని పరస్పర సహకార సహాయ సంఘాల ద్వారా ప్రభావితం చేసే ప్రయత్నాలు మొదలెట్టారు. వారికి సహకారంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం 'లాం', శాస్త్రవేత్తలు, గుంటూరు వ్యవసాయ శాఖ విస్తరణాధికారులు రైతు శిక్షణలు జరిపారు. దాన్ని 'రైతు రక్షణ వేదిక'గా నడిపారు. అయినా ఆ ప్రయత్నం ఇంకా ప్రారంభ స్థాయిని దాటలేదు. దానికి ముఖ్య కారణం స్థానిక విత్తన వ్యవసాయ రసాయన కంపెనీల ప్రచార హోరు, తాత్కాలిక ఫలితాలిచ్చే ఉపకరణాల జోరు. రైతు రక్షణ వేదిక సభ్యులు కొందరు ప్రభుత్వ సహకారంతో, దాతృత్వ పెట్టుబడిదారుల దన్నుతో నడపబడే ప్రకృతి వ్యవసాయం, వరవడిలో పడ్డారు. అయినా ఆంధ్రప్రదేశ్ నిరంతరం వ్యవసాయ సంక్షోభ రాష్ట్రంగానే గుర్తించబడుతున్నది. రైతుల ఆత్మహత్యలు ఆగలేదు. వ్యవసాయ రసాయనాల వాడుక పరంగా రాష్ట్రం మొదటి వరసలోనే ఉంది. ప్రభుత్వం నియమించిన వ్యవసాయ సంక్షోభ కమిటీల సిఫార్సులు అమలుకు నోచుకోలేదు. కేంద్ర ప్రభుత్వం ప్రొ.స్వామినాథన్ నేతృత్వాన అధ్యయన కమిటీని వేసింది. ఆ కమిటీ సూచించిన అంశాన్ని గత యు.పి.ఎ ప్రభుత్వంగాని, ఇప్పటి ఎన్.డి.ఎ ప్రభుత్వం గాని పట్టించుకోలేదు. దానికి స్పందించిన ప్రొ.స్వామినాథన్ తన అభిప్రాయాన్ని ఈ విధంగా వ్యక్తపరిచారు."భారతదేశం ఇరవయ్యవ శతాబ్దం చివరి దశలో ఆహార కొరత నుండి బయటపడ్డదని చెప్పుకొచ్చాం. కాని 21వ శతాబ్దంలో మళ్లీ మనల్ని ఆహార భద్రతలో ఉంచగలిగేదెవరు? అనే అనుమానం వస్తున్నది. గత రెండున్నర దశాబ్దాలుగా, ఆత్మహత్యల వార్తల్లో రైతులే ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తున్నది. దాదాపు 3.5 లక్షల మంది ఆహార ఉత్పత్తిలో అత్యంత కీలకమైన రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అనేక మంది రైతు, రైతు కూలీలు వ్యవసాయం వదిలేసే దశకు చేరారు. ఈ ప్రభావం వల్ల భారత ప్రభుత్వం తన ఆర్థిక సంస్కరణల వలయం నుండి బయటపడి మానవతతో కూడిన అభివృద్ధి పథకాల్ని చేపడతామని, 2004లో స్పష్టంగా ప్రకటించి పాలన మొదలెట్టింది. ఆ క్రమంలో జాతీయ వ్యవసాయ కమిషన్ వేసి నన్ను దానికి చైర్మన్ చేసి, వెంటనే తగిన పరిష్కార సిఫార్సులు చెయ్యమన్నారు. అయితే మిత్రులు సాయినాథ్, దేవేంద్ర శర్మ, సునీతా నారాయణ్, సుమన్ సహారు, సతీష్, రామాంజనేయులు వంటి అనేక మందితో చర్చించి అది వ్యవసాయ కమిషన్ కాదు రైతు కమిషన్" అని నిర్ధారించి ప్రభుత్వానికి సమగ్రంగా (6) నివేదికల ద్వారా 2007 నాటికి ముందుంచాము. ప్రభుత్వం దాన్ని పార్లమెంటులో చర్చించి సహేతుకమైన సిఫార్సుల్ని అమలు చేస్తారని ఆశించాను. తద్వారా వ్యవసాయ రంగాన్నే నమ్ముకొని బతుకుతున్న చిన్న సన్నకారు రైతులు వ్యవసాయ కూలీలు రక్షించబడతానని ఎదురు చూస్తూ వచ్చాం. కాని ఇప్పటి వరకు వాటి అమలు విషయంలో ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. కారణం అర్థమౌతూనే ఉంది. ప్రభుత్వం దృష్టిలో, ఆహార-వ్యాపార వర్గం అత్యంత కీలకం. ఈ సమస్యను దేశ ఉన్నత న్యాయస్థానం కూడా చర్చించి ప్రభుత్వానికి హెచ్చరిక చేసింది. ఇప్పుడు కొత్త ప్రభుత్వం (ఎన్.డి.ఎ) వచ్చింది. ఇది ఎన్నికల ముందుగా చెప్పినట్లు 'జాతీయ రైతు కమిషన్' ముఖ్య సిఫార్సుల్ని అమలు చేయగలదేమో చూద్దాం! ప్రముఖ ఆర్థికవేత్తలైన వి.కె.రామచంద్రన్, మధురా స్వామినాధన్, వెంకటేష్ ఆత్రేయ, కిసాన్ సంఘ నాయకుడు హన్నన్ మొల్లా తోపాటు అనేక మంది ఆలోచనా పరులు, సామాజిక ఉద్యమకారులు (ప్రొ.ఎం.ఎస్.స్వామినాధన్ పరిశోధనా కేంద్రం-చెన్నై, 24.6.2015) పాల్గొన్న సమావేశంలో, స్వామినాధన్ ముఖ్య వక్తగా చేసిన ప్రసంగ సారాంశమిది (నేను ఆ సమావేశంలో పాల్గొన్నాను). గత దశాబ్ద కాలంలో జరిగిదేంటో చూశాం. చెప్పేదానికి ప్రభుత్వం కట్టుబడకపోగా, ఇంకా వ్యాపార వర్గాల ప్రయోజన లక్ష్యంతో, రైతుల్ని దిగజార్చే చట్టాల్ని చేసింది.

## మిర్యాలగూడ మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో వారసుల పేర్లు నమోదు చేసి గుర్తింపు కార్డులివ్వాలి

### సభ్యత్వ నమోదును అడ్డుకుంటున్న సభ్యులపై చర్యలు తీసుకోవాలి

### మత్స్య పారిశ్రామిక సంఘం సభ్యులు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 16 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో వారసుల పేర్లు నమోదు చేయాలని సభ్యులు చింతకాళ్ళ సైదులు, నక్క సైదులు కేసరి వీరప్రసాద్, దుండిగాల రామ్ కోరారు. మిర్యాలగూడ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు బుధవారం ఎన్ఎస్పి క్యాంపు తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సంఘంలో 246 మంది సభ్యులు ఉన్నారని, చేపల వేటకు వెళ్లి కుటుంబాన్ని పోషించుకుంటున్నామని తెలిపారు. సంఘంలో కొంతమంది సభ్యులు చనిపోయారని, చనిపోయిన సభ్యుల స్థానంలో వారి వారసుల పేర్లు నమోదు చేయాలని కోరుతూ జనవరి 3, 2025న సహకార సంఘం పాలకవర్గం సమావేశమై చర్చించి అనంతరం సంఘం మినట్స్ బుక్ లో రాసి హాజరైన సభ్యుల ద్వారా వారసులను సభ్యులుగా తీసుకోవాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు. తీర్మానం కాపీ సభ్యుల వివరాలతో జిల్లా మత్స్యశాఖ అధికారి నల్గొండకు అందజేశామని తెలిపారు. ఈ విషయంపై సహకార సంఘంలో చనిపోయిన వారి స్థానంలో కొత్త సభ్యులు పేర్లు నమోదు చేయాలని, మత్స్యశాఖ గుర్తింపు కార్డులు ఇప్పించేందుకు తగు ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ కు కోరడం జరిగిందన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ నల్లచెరువు వద్ద త్రిసభ్య కమిటీ ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్యత పరీక్ష నిర్వహించవలసి ఉండగా కొందరు సభ్యులు బంటు సైదులు, గండేల శ్రీను గోపనబోయిన వెంకన్న, పర్షన బోయిన శంకర్ లు హైదరాబాద్ మత్స్యశాఖ కార్యాలయంలో వృత్తి నైపుణ్యత పరీక్ష జరగకుండా తప్పుడు ఫిర్యాదు చేశారని ఆరోపించారు. గత 20 సంవత్సరాల నుంచి చనిపోయిన వారి స్థానంలో వారసుల పేర్లు నమోదు కాకుండా ఇబ్బందులు గురి చేస్తున్నారని, అలాంటి వారిపై విచారణ జరపాలని, వారసుల పేర్లు నమోదు చేసి మత్స్యశాఖ గుర్తింపు కార్డు జారీ చేసే విధంగా ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలని, న్యాయం చేయాలని చింత కాళ్ళ సైదులు, నక్క సైదులు కేసరి వీరప్రసాద్, దుండిగాల రామ్ లు కోరారు. విషయంపై సహకార సంఘ సభ్యులందరూ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కు వారసుల పేర్ల నమోదు లిస్టును అందజేసి న్యాయం చేయాలని కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ జిల్లా మత్స్యశాఖ ఉన్నత అధికారికి ఫోన్ చేసి వారసుల పేర్లు సభ్యులుగా నమోదు చేసి మత్స్యశాఖ ద్వారా గుర్తింపు కార్డు జారీ చేయాలని కోరగా సానుకూలంగా అధికారి స్పందించారు, అంగీకరించారని అయితే కొంత మంది కావాలని అడ్డు పుల్ల వేస్తున్నారని ఆరోపించారు.



# కెమికల్ కంపెనీలలో వెలబడే కాలుష్యం పొగ వల్ల ప్రజలు ఉక్కిరి బిక్కిరి..

### పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారి వినతి పత్రం అందజేత..

### దుండిగల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి..

**మేడ్చల్,అక్షిత బ్యూరో :**

దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట్,దుండిగల్, తండా 1,తండా 2,గాగిల్లాపూర్,డి పోచంపల్లి, మల్లంపేట్ గ్రామాలు గతంలో అంటే మారుమూల గ్రామాలుగా ఉండేది అడవి, వ్యసాయం అధికంగా ఉండేది అప్పుడు హైదరాబాద్,జానవాసాలకు దూరంగ మెదక్ బోర్డర్ లో కంపెనీలు ఏర్పాటు చేయడం జరిగింది కానీ ప్రస్తుతం బౌరంపేట్,దుండిగల్, తండా 1,తండా 2,గాగిల్లాపూర్,డి పోచంపల్లి, మల్లంపేట్ గ్రామాలు ప్రస్తుతం జిహెచ్ఎంసి లో విలీనం చేయడం జరిగింది.ప్రస్తుతం ఈ గ్రామాల పరిధిలో అధికంగా కాలనీలు,గేటెడ్ కమ్యూనిటీలు ఇంటర్నేషనల్ స్కూల్స్, కార్పొరేట్ స్కూల్ పుట్టగొడుగుల్లా వెలిషాయి ఔటర్ రింగ్రోడ్ ఎగ్జిట్లు వల్ల అధిక జనాభా నిత్యం తిరుగుతున్నారు కెమికల్ కంపెనీలు వదిలే పొగవల్ల ప్రజలు తీవ్ర ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు మరియు చర్చి గాగిల్లాపూర్ ఏరియాలో గ్రౌడ్ వాటర్ మొత్తం కెమికల్ అయిపోయి దుర్వసన వస్తున్నాయి తాగడానికి కాదుకదా స్నానానికి కూడా పనికిరావడం లేదు చర్మ వ్యాధులు అలర్జీ వస్తుంది మరియు ప్రైవేట్ ల్యాండ్ లలో ప్లాస్టిక్ గోదాంలు ఏర్పాట్లు చేసి అర్ధరాత్రి వేలలో తగలబెట్టడం జరుగుతుంది కావున వీటిపైన




చర్యలు తీసుకొని పర్యావరణాన్ని కాపాడగలరని కోరుతున్నారు..



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## ఆట



# వన్డే క్రికెట్ భవితవ్యంపై రోహిత్ శర్మ కీలక వ్యాఖ్యలు..!

**అక్షిత ప్రతినిధి :**

ప్రస్తుతం టీ20 క్రికెట్ ఆదరణ పెరుగుతున్నది. ఈ క్రమంలో వన్డే క్రికెట్ భవితవ్యంపై రోహిత్ శర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైఖేల్ క్లార్క్‌తో కలిసి నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో రోహిత్ శర్మ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు ఎదుర్కొన్న సవాళ్లపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఇతర ఫార్మాట్‌లకు భిన్నంగా వన్డే క్రికెట్ ఎప్పుడూ సవాల్‌గా ఉంటుందని.. ప్రస్తుతం టీ20 క్రికెట్‌కు ప్రజాదరణ పెరుగుతున్నప్పటికీ అది అత్యంత గౌరవనీయమైన ఫార్మాట్‌లలో ఒకటిగా ఉందని వ్యాఖ్యానించారు. 50 ఓవర్ల ఫార్మాట్‌తో తనకు మంచి బంధం ఉందని.. క్రికెటర్‌గా తన బాల్యంతో ముడిపడి ఉందని తెలిపాడు. వన్డే క్రికెట్ శాశ్వతమైనా.. కాకపోయినా దాని గురించి చాలా విషయాలు చెబుతారనే విషయం తనకు తెలుసనని చెప్పాడు. మనమందరం వన్డే ప్రపంచకప్, ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ చూస్తు పెరిగామని.. తాము అందులో ఆడామని.. ఆ మ్యాచులన్నీ ఉత్తేజకరమైనవని చెప్పాడు. అవన్నీ గతానికి సంబంధించినవని తనకు తెలుసునని.. ఎందుకంటే ఇప్పుడు జనం టీ20 క్రికెట్‌ని చూస్తున్నారని.. కానీ, వన్డే క్రికెట్‌లో సవాల్ భిన్నంగా ఉంటుందని చెప్పుకొచ్చారు. రోహిత్ కెప్టెన్సీలో ఇటీవల భారత జట్టు ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని గెలిచిన విషయం తెలిసిందే. ఈ టోర్నీలో ఐదు మ్యాచుల్లో కలిపి రోహిత్ 180 పరుగులు చేశాడు. న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్‌లో 83 బంతుల్లో 76 పరుగులు చేశాడు. వన్డేల్లో రోహిత్ రికార్డు బాగుంది. 273 మ్యాచ్‌ల్లో 11,138 పరుగులు చేశాడు. 2023 వన్డే ప్రపంచ కప్‌లో రాణించాడు. ప్రస్తుతం ఐపీఎల్ ముంబయి ఇండియన్స్ తరఫున ఆడుతున్నాడు. ఇప్పటి వరకు బ్యాటింగ్‌తో ఆకట్టుకోలేకపోయాడు. ఐదు మ్యాచుల్లో కలిపి 11.20 సగటుతో 56 పరుగులు చేశాడు. ఈ సారి కొన్ని మ్యాచుల్లో రోహిత్ ఇంపాక్ట్ ప్లేయర్‌గా బ్యాటింగ్‌కు దిగడం విశేషం.




# బ్యాట్ టెస్టులో దొరికిన సునిల్ నరైన్.. వీడియో

**ముల్లాన్‌పూర్:అక్షిత ప్రతినిధి :**

కోల్‌కతా నైట్ రైడర్స్ ఆల్‌రౌండర్ సునిల్ నరైన్.. బ్యాట్ టెస్ట్( లో దొరికిపోయాడు. పంజాబ్‌తో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో అతను బ్యాటింగ్ చేసేందుకు పిచ్‌పై వెళ్లడానికి ముందు.. బ్యాట్ టెస్ట్ చేశారు. ఆ పరీక్షలో సునిల్ నరైన్ విఫలం అయ్యాడు. ఆ ఘటనకు చెందిన వీడియో ప్రస్తుతం ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నది. ఐపీఎల్ ప్రారంభమైన తర్వాత గవర్నింగ్ కౌన్సిల్ ఇటీవల క్రికెటర్ల బ్యాట్లను చెక్ చేస్తోంది. సైజుకు మించి వాడుతున్న బ్యాట్లను చెకింగ్ ద్వారా పట్టేస్తున్నారు. అయితే మంగళవారం బౌండరీ లైన్ వద్ద బ్యాట్ చెకింగ్ చేస్తున్నప్పుడు సునిల్ నరైన్ బ్యాట్ ఎక్కువ వెడల్పు ఉన్నట్లు గుర్తించారు. దీంతో అతను బ్యాట్‌ను మార్చాల్సి వచ్చింది. అయితే టోర్నీలో అతను అక్రమ రీతిలో బ్యాట్‌ను వినియోగించాడా అన్న వాదనలు కూడా వినిపిస్తున్నాయి.




# కోల్‌కతాతో మ్యాచ్‌లో విజృంభించిన చాహల్..

**ఆర్‌జే మహ్‌వశ్ పోస్ట్ వైరల్**

టీమ్‌ఇండియా క్రికెటర్ యజువేంద్ర చాహల్ ఇటీవలే తరచూ వార్తల్లో నిలుస్తున్నారు. అందుకు కారణం ఆయన వ్యక్తిగత జీవితమే. భార్య ధనశ్రీ వర్మతో విడాకులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్, రేడియో జాకీ మహ్‌వశ్ డేటింగ్ వార్తలతో నిత్యం హెడ్‌లైన్స్‌లో నిలుస్తున్నారు. ఇప్పుడు మరోసారి తన పేరు మార్మోగిపోతోంది. ఐపీఎల్‌లో భాగంగా మంగళవా రం కోల్‌కతాతో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ బౌలర్ చాహల్ అద్భుతమైన ప్రదర్శన చేసిన విషయం తెలిసిందే. తన స్పిన్ మాయాజాలంతో కీలకమైన వికెట్లు తీసి పంజాబ్ జట్టును విజయతీరానికి చేర్చాడు. దీంతో చాహల్‌పై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్‌జే మహ్‌వశ్ పెట్టిన తాజా పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. చాహల్‌తో దిగిన సెల్ఫీ ఫొటోను తన ఇన్‌స్టా స్టోరీస్‌లో పోస్టు చేస్తూ ప్రశంసల వర్షం కురిపించింది. 'మామూలు టాలెంట్ కాదిది.. అద్భుతమైన, అసాధారణ టాలెంటెడ్ మ్యాన్. ఐపీఎల్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచావు. అసంభవ్' అంటూ క్యాప్షన్ జత చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.



# అమెరికాకు చైనా ఝలక్‌లు

## బోయింగ్ విమానాల డెలివరీలను ఆపేసిన డ్రాగన్

## ముదిరిన వాణిజ్య యుద్ధమే కారణం

## ఇప్పటికే అరుదైన ఖనిజాల ఎగుమతులకు బ్రేక్

## ట్రంప్ సర్కారుపై ఒత్తిడి..

## చర్చల దిశగా అడుగులు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలు బూమరాంగ్ అవుతున్నట్టు కనిపిస్తున్నాయి. చైనాకు చెక్ పెట్టాలని ఎడాపెడా పెంచుతూపోయిన టారిఫ్‌లు.. ఇప్పుడు ట్రంప్ సర్కారునే ఒత్తిడిలో పడేస్తున్నాయి మరి. ట్రంప్ సుంకాలకు దీటుగా స్పందిస్తున్న జిన్‌పిన్ ప్రభుత్వం.. అన్ని రకాలుగా అమెరికాను ఇరుకున పెట్టాలని చూస్తున్నది. ఈ క్రమంలోనే తాజాగా బోయింగ్ జెట్ డెలివరీలు ఆగిపోయాయి.

**బీజింగ్/వాషింగ్టన్, అక్షిత ప్రతినిధి :**


అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్ తల పట్టుకుంటున్నారు. చైనాతో వాణిజ్య యుద్ధం కొరివితో తల గోక్కున్నట్టవుతున్నది మరి. నువ్వా-నేనా అన్నరీతిలో సాగుతున్న ఈ టారిఫ్ వార్‌లో.. చివరకు డ్రాగన్‌దే పైచేయిగా నిలిచే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తుండటం గమనార్హం. వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో చైనాపై అమెరికా ఎంతలా? ఆధారపడుతున్నదో కూడా ఈ సందర్భంగా అందరికీ తెలిసొస్తున్నది. అమెరికా మార్కెట్ చైనాకు ఎంత అవసరమో.. అక్కడి కంపెనీలకు చైనాలోని వ్యాపారావకాశాలు, వనరులు కూడా అంతే అవసరం. సరిగ్గా దీనిపైనే దృష్టి సారించిన జిన్‌పిన్ సర్కారు.. ఆ కోణంలోనే పావులు కదుపుతున్నది. ఇందులోభాగంగానే తాజాగా బోయింగ్ విమానాల డెలివరీలను చైనా ఆపేసింది. అమెరికాకు చెందిన బోయింగ్ కంపెనీకి దూరంగా ఉండాలని తమ దేశ ఎయిర్‌లైన్స్ సంస్థలకు చైనా స్పష్టం చేసింది. అమెరికా సంస్థల నుంచి ఎయిర్‌క్రాఫ్ట్ సంబంధిత విడిభాగాలను, ఇతరత్రా పరికరాలను కొనవద్దని కూడా హుకుం జారీ చేసినట్టు బ్లూంబర్గ్ చెప్తున్నది.

### పెద్ద మార్కెట్

ప్రస్తుతం అమెరికాలోకి దిగుమతయ్యే చైనా వస్తూత్పత్తులపై 145 శాతం ప్రతీకార సుంకాలు అమలవుతుండగా.. చైనాలోకి దిగుమతయ్యే అమెరికా వస్తూత్పత్తులపై 125 శాతం టారిఫ్‌లు పడుతున్నాయి. ఈ క్రమంలోనే బోయింగ్ జెట్స్‌ను లీజుకు తీసుకుని నడిపిస్తున్న స్వదేశీ విమానయాన సంస్థలకు అధిక టారిఫ్‌లతో పెరుగుతున్న ఖర్చుల నుంచి ఉపశమనం లభించేలా చర్యలనూ చైనా చేపడుతున్నది. కానీ ఈ నిర్ణయం తమ విమాన అమ్మకాల్లో అతిపెద్ద మార్కెట్‌గా ఉన్న చైనాను బోయింగ్ కోల్పోయేలా చేస్తున్నది. ఇక ఇప్పటికే ఎలక్ట్రానిక్, రక్షణ, టెక్నాలజీ రంగాల్లో వాడే కీలక ఖనిజాల ఉత్పత్తిని చైనా ఆపేసింది. దీంతో టెస్లా, యాపిల్ మరికొన్ని సంస్థల ఉత్పత్తికి ఇది పెద్ద దెబ్బలా తయారవుతున్నది. ఇతర దేశాలపైనా ఈ ప్రభావం కనిపించేలా ఉండగా.. ట్రంప్ ప్రభుత్వానికి ఇంటా, బయట ఇబ్బందులు తెచ్చిపెట్టేలా ఉన్నది. మరోవైపు ట్రంప్ సుంకాలపై గుర్రుగా ఉన్న దేశాలను ఒక్క తాటిపైకి తెచ్చేందుకూ చైనా కృషి చేస్తున్నది. దీంతో అమెరికాపై ఒత్తిడి రాబోయే రోజుల్లో ఇంకా పెరిగే అవకాశాలే కనిపిస్తున్నాయి.

### ఫార్మా, చిప్‌లకూ ముప్పే

ఫార్మా, సెమీకండక్టర్ దిగుమతులకు ప్రతీకార సుంకాల నుంచి మినహాయింపునిచ్చిన ట్రంప్.. వీటిపైనా వీలున్నంత త్వరలో అదనపు టారిఫ్‌లు వేయాలని చూస్తున్నారు. విదేశాల నుంచి వచ్చే ఔషధాలు, చిప్‌లతో అమెరికా జాతీయ భద్రతకు వాటిల్లే ముప్పుపై ట్రంప్ సర్కారు దర్యాప్తు చేస్తున్నది. ఈ క్రమంలో వాణిజ్య విస్తరణ చట్టం 1962లోని సెక్షన్ 232 కింద ఫార్మా, చిప్ ఉత్పత్తులపై సుంకాల పెంపు ఉండవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తాజా పరిస్థితుల నడుమ అరబిందో, సన్ ఫార్మా, రెడ్డీస్, గ్లాండ్ ఫార్మా, లుపిన్ తదితర కంపెనీల షేర్లు మంగళవారం సెల్లింగ్ ప్రెషర్‌ను ఎదుర్కొన్నాయి.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## బిజినెస్..

# సుంకాల సడలింపుతో జోష్

## సెన్సెక్స్ 1,578, నిఫ్టీ 500 పాయింట్ల లాభం

**ముంబై, అక్షిత ప్రతినిధి :**

దేశీయ స్టాక్ మార్కెట్లు కదంతొక్కాయి. ప్రతీకార సుంకాల నుంచి ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులకు మినహాయింపునిస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడంతోపాటు ఆటోమొబైల్స్‌పై సుంకాలను తగ్గించే యోచనలో ఉన్నట్టు వచ్చిన వార్తల వల్ల అంతర్జాతీయంగా మార్కెట్లు భారీగా లాభపడ్డాయి. ఇదే క్రమంలో దేశీయ సూచీలు పుంజుకున్నాయి. సెన్సెక్స్ 1,577.63 పాయింట్లు లేదా 2.10 శాతం లాభపడి 76,734.89 వద్ద ముగియగా.. నిఫ్టీ సైతం 500 పాయింట్లు (2.19 శాతం) అందుకొని 23 వేల మార్క్‌ను అధిగమించి 23,328.55 వద్ద ముగిసింది. సూచీలు వరుస లాభాలతో దూసుకుపోతుండటంతో మదుపరులు భారీగా సంపదను పోగేసుకున్నారు. రెండు రోజుల్లో బీఎస్ఈలో లిట్కైస్టెన కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ రూ.18,42,028.91 కోట్లు ఎగబాకి రూ.4,12,24,362.13 కోట్లు(4.81 ట్రిలియన్ డాలర్లు) చేరుకున్నట్టు అయింది.



# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆర్ట్ కళాకారులకు సన్మానం



**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

అర్ట్ కళకారుల దినోత్సవం సందర్భంగా బుధవారం వాసవి క్లబ్ జిల్లా చైర్మన్ కొత్త లక్ష్మణ్ అధ్వర్యంలో ఆర్ట్ కళాకారులైన నరసింహారావు,చందు,సురేశ్,భరత్ లను శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా క్లబ్ జిల్లా చైర్మన్ కొత్త లక్ష్మణ్ మాట్లాడుతూ...ఆర్ట్ కళాకారులలో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. కనువిందు చేసే కళా నైపుణ్యం సామాజిక మార్పుకు అవసరమన్నారు. సన్మానం పొందిన ఆర్ట్ కళాకారులు మాట్లాడుతూ... నేరేడుచర్ల అర్ట్ కళకారులను వాసవి క్లబ్ గుర్తించి సన్మాని ంచటం గర్వంగా ఉందన్నారు. ఈ సన్మానంతో తమ బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మాజీ అధ్యక్షుడు పూటుకూరి నటరాజు, పుప్పల పుల్లయ్య, చెరకు రాము, లక్ష్మణ్, ప్రసాద్, వెంకటనర్సయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రముఖ కార్డియాలాజిస్ట్ రాపోలు కరుణాకర్ జన్మదిన వేడుకలు



**నేరేడుచర్ల ప్రతినిధి.**

ప్రజలకు ఎన్నెన్నో సేవలు చేస్తున్న ప్రముఖ కార్డియాలాజిస్ట్ ఐకాన్ అఫ్ హెల్త్ కేర్ అవార్డు గ్రహీత రాపోలు కరుణాకర్ జన్మదిన వేడుకలు నేరేడుచర్ల పీహెచ్సి నందు ఇన్పేషంట్ లకు పండ్లు పంపిణి చేసి,కేక్ కట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో బిఆర్ యస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ...వైద్యం అంటే ఒక వృత్తిగా కాకుండా,మనుషుల్ని బ్రతికించే ఓ మహాశక్తి గా ప్రజలకు ఎన్నెన్నో సేవలు చేస్తున్న డాక్టర్ కరుణాకర్ ఎంతోమంది హృదయాలను వెలిగిస్తునటువంటి డాక్టర్ మరెన్నో పుట్టినరోజు జరుపుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యఅధికారి పున్న నాగిని,షిరిడీ సాయి సేవ ఆశ్రమం చైర్మన్ దేవరశెట్టి వెంకన్న, లయన్స్ క్లబ్ అధ్యక్షులు జీలకర్ర రామస్వామి, సామాజిక కార్యకర్త తకెళ్ళనాగార్జున, బచ్చలకూరి శ్రీనివాస్ (డాల్ఫిన్) నేరేడుచర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, కొప్పు రామకృష్ణ, దిరావత్ ఎపాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్తకు సభ్యత్వ కార్డు అందించాలి

- స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా పోటీ చేస్తుంది

- నియోజకవర్గ ఇన్చార్జి బడుగు లక్ష్మయ్య



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

నాంపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు సభ్యత్వ కార్డులను తెలుగుదేశం పార్టీ నాంపల్లి మండల అధ్యక్షురాలు మోగదాల పార్వతమ్మకు మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ బడుగు లక్ష్మయ్య అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా పోటీ చేస్తుందని నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు. కష్టపడి ప్రతి గ్రామానికి వెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అదేవిధంగా జెండా ఆవిష్కరణ చేస్తూ ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కోటోష్, శేఖర్, రాజు పాల్గొన్నారు.

# యర్రా శ్రీకాంత్ కి నివాళులర్పించిన కొత్తా సీతారాములు,మారిశెట్టి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరంలోని శ్రీనివాస నగర్ లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ యర్రా శ్రీకాంత్ సంస్మరణ కార్యక్రమం జరిగినది. ఈకార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొత్తా సీతారాములు నేలకొండపల్లి మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పగడాల మంజుల ఖమ్మం జిల్లా మున్నూరు కాపు సంఘం నాయకులు గుండపునేని నరసింహారావు సముద్రాల శ్రీనివాసరావు సిపిఎం నాయకురాలు శ్రీదేవి రవి పాల్గొని నివాళులు అర్పించారు.



# రాజీవ్ గృహకల్పకి కేటాయించిన భూమిలో జీవో 59 కింద రెగ్యులరైజేషన్.

## రెండు పట్టాలతో ఎక్కువ ప్రభుత్వ భూమి ఆక్రమించుకోవడం పై చర్యలు తీసుకోవాలి..

## కుత్బుల్లాపూర్ మండల తాసిల్దార్ కు ఫిర్యాదు ఆకుల సతీష్..





**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

సర్వేనెంబర్ 25/2,4 పెట్ బషీర్ బాద్ నందు 2008లో 18 ఎకరాలు రాజీవ్ గృహకల్ప నిర్మాణాల కోసం కేటాయిస్తే ఈ భూమిలో నిబంధనలకు విరుద్ధంగా 2017లో జిఓ 59 కింద ఏ విధంగా రెగ్యులరైజ్ చేస్తారని, రెండు పట్టాలతో ఎక్కువ ప్రభుత్వ భూమి ఆక్రమించుకోవడంపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో ఆఫీసులో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూసర్వే నెంబర్ 25/2,4 పేట్ బషీర్ బాద్ కుత్బుల్లాపూర్ మండలం ప్రభుత్వ భూమి దాదాపూ 18 ఎకరాలు రాజీవ్ గృహకల్ప నిర్మాణాల కోసం 2008 లో కేటాయిస్తూ భూమిని కూడా వారికి స్వాధీనం చేయడం జరిగింది. ఇదే భూమి నందు 2017 లో అప్పటి రెవెన్యూ అధికారులు %=+ఖ% ఇండ్ల నిర్మాణానికి కేటాయించిన స్థలంలో జీవో నెంబర్ 59 ద్వారా 248 గజాల చొప్పున ఇద్దరు వ్యక్తులకి ఏ విధంగా రెగ్యులరైజేషన్ నెంబర్ 4651/2017,4650/2017) చేసినారు?. రాజీవ్ గృహకల్ప నిర్మాణాల కోసం కేటాయించిన స్థలాన్ని హౌసింగ్ బోర్డ్ అధికారులు స్వాధీనం చేసుకోపోవడన్ని అలుసుగా తీసుకొని జీవో నెంబర్ 59 ద్వారా రెగ్యులరైజ్ చేయడానికి అప్పటి రెవెన్యూ ఆర్ ఐ ఏ విధంగా సహకరించారని, అదేవిధంగా ఈ రెండు పట్టాలని సాకుగా చూపించి మిగిలిన ప్రభుత్వ భూమిని కూడా స్వాధీనం చేసుకొని అక్రమ నిర్మాణాలు చేసుకోవడమే కాకుండా ప్రభుత్వ భూమి కబ్జా చేసుకోవడానికి నాటకం బాగా ఉపయోగపడుతుంది. ఈ విధంగా వారికున్నవి 496 గజాలు భూమి రెండు పట్టాల ద్వారా రెగ్యులరైజేషన్ అవుతే, వారు దాదాపు అంతకుమించి డబుల్ ప్రభుత్వభూమి ఆక్రమించుకొని మాదే అనడం ఎలా సాధ్యమవుతుంది. ఈ విధంగా రాజీవ్ గృహకల్ప కోసం కేటాయించిన స్థలంలో ఆక్రమ మార్గంలో మరియు నిబంధనలకు విరుద్ధంగా జీవో నెంబర్ 59 ద్వారా రెగ్యులర్ చేయడం చట్ట విరుద్ధమే కాకుండా తక్షణమే రాజీవ్ గృహకల్పనందు రెగ్యులరైజ్ చేసిన విధానాన్ని/పట్టాను రద్దు చేయడం కాకుండా ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని రాజీవ్ గుహకల్ప నిర్మాణానికి అప్పజెప్పాలని మరియు వారికి కేటాయించిన పట్టాల కన్నా ఎక్కువ ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణంపై తక్షణమే చర్యలు తీసుకోవడానికి పూర్తిస్థాయిలో రికార్డులు పరిశీలించి సర్వే చేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని మరియు ప్రభుత్వ భూమిని అక్రమ మార్గంలో రెగ్యులరైజ్ చేసుకోవడం కాకుండా వారికి చందాల్సిందానికన్నా ఎక్కువ భూమి ఆక్రమించుకున్న ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి ప్రభుత్వ భూమి కాపాడే ప్రజా అవసరాలకు వినియోగించాలని డిమాండ్ చేశారు.. కార్యక్రమంలో ఎల్ల స్వామి ,అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి ,చందు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల రక్షణ భద్రత కోసం పోలీసు

## కోదాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ రజిత రెడ్డి




**అక్షిత న్యూస్ అనంతగిరి**

శాంతియుత గ్రామాల మనందరి బాధ్యతనీ సర్కిల్ ఇన్స్పెక్టర్ రజిత రెడ్డి అన్నారు.ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ఎస్సై నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు గ్రామాల్లో సామాజిక అంశాలు,చట్టాలపై ప్రతి బుధవారం సమావేశం నిర్వహిస్తూ పోలీస్ ప్రజా భరోసా ద్వారా అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు.ప్రతి బుధవారం ఒక గ్రామాన్ని ఎంచుకొని పోలీస్ అధికారులు పాల్గొనేలా సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం పేరుతో గ్రామాల్లో సభలు నిర్వహిస్తూ పౌరులకు చట్టాలపై అవగాహాన కల్పించేందుకు ఏర్పాటు జరిగినట్లు తెలిపారు.సైబర్ క్రైమ్, డ్రగ్స్,గంజాయి, హత్యలు,దోపిడీలకు పాల్పడకుండా,సమస్యలు సృష్టించే వారిలో మార్పు తీసుకురావడం,సమస్యలను గుర్తించి పరిష్కరించడం,శాంతియుత వాతావరణం కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. రైతు భరోసా కార్యక్రమం లో భాగంగా ప్రతి గ్రామానికి ఒక పోలీస్ అధికార నిర్మించి వారి ద్వారా సమస్యలు తెలుసుకుని పరిష్కారం చేస్తామన్నారు.మద్యం తాగి వాహనాలు నడపద్దని చిన్నపిల్లలకు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు బాధ్యతలు తీసుకోవాలని,గంజాయి,మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ లాంటి అలవాట్లు పడితే జీవితాలను పాడు చేసుకోవద్దని తెలిపారు.సైబర్ మోసాలకు గురి కాకుండా బెట్టింగ్ ప్రకటనలు నమ్మి డబ్బులు బెట్టింగ్ పెట్టి అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకోవద్దని తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.గంజాయి లాంటి మాదకద్రవ్యాలు మన గ్రామంలోకి రానివ్వద్దు, ఎవరైనా డ్రగ్స్ కు అలవాటు పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.బెట్టింగ్ ప్రకటనలు నమ్మి డబ్బులు బెట్టింగ్ పెట్టవద్దు, అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకోవద్దు. అశ్లీలపు వీడియో కాల్స్ మాట్లడి ప్రాణలమీదకు తెచ్చుకోవద్దన్నారు.మహిళలను గౌరవించాలి, మహిళా రక్షణలో చట్టాలు బలోపేతం చేయబడ్డాయి, మహిళలను, పిల్లలను వేదిస్తే షీ టీం నెంబరు 8712686056 కి ఫిర్యాదు చేయవచ్చు కేసులు నమోదు చేసి శిక్షలు పడేలా పోలీసు దర్యాప్తు ఉంటుంది.ఉచిత భాహుమతులు, తక్కువ రేటుకు వస్తువులు వస్తాయి, లాటరీ వచ్చినది, తక్కువ వడ్డీ లోన్ లు ఇస్తాము, డబ్బులు కడితే ఉద్యోగం ఇస్తాము, తక్కువ పెట్టుబడికి ఎక్కువ లాభం వస్తుంది ఇలాంటివి ఎవరైనా అపరిచితులు ఫోన్ ద్వారా, సోషల్ మీడియా ద్వారా, మెసేజ్ ల ద్వారా తెలిపితే నమ్మి అత్యాశకు పోయి సైబర్ మోసాలకు గురై డబ్బులు పోగొట్టుకోవదనీ చెప్పారు.రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తగా ఉండాలి, మద్యం తాగి వాహనాలు నడపవద్దనీ,,పిల్లలకు వాహనాలు ఇచ్చి వారి ప్రాణాలకు మీరే కారకులు వద్దని తెలిపారు.గ్రామంలో ప్రభుత్వ పథకాలను దుర్వినియోగం చేస్తూ బియ్యంతో అక్రమ వ్యాపారం చేసిన చర్యలు తీసుకుంటామన్నారు.పేకాట, బెట్టింగ్ లాంటి, బహిరంగంగా మద్యం తాగడం లాంటి అసాంఘిక చర్యలకు పాల్పడవద్దు. వీటిపై పోలీసుకు సమాచారం ఇవ్వాలని కోరారు.శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో మూఢనమ్మకాలు నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి, ఏఎస్ఐ లింగారెడ్డి, పోలీస్ సిబ్బంది వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపోలీసు అధికారులతో ప్రజాసమస్యలకు తక్షణపరిష్కారం

## యువత మాదకద్రవ్యాలకు చెడువ్యసనాలకు దూరంగా గ్రామప్రజలకుఆదర్శంగానిలవాలి

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్





**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి:**

గ్రామ పోలీసు అధికారులతో జిల్లా ప్రజలకు మెరుగైనసేవలు అందడమే కాకుండాప్రజాం ˇమస్యలకుతక్షణ పరిష్కారందొరుకుతుందని న ల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. మంగళవారం రాత్రి మాడ్గులపల్లిమండలపరిధిలోని ఆగమోత్కూర్ లో ఏర్పాటు చేసినసమావేశంలో అయన మాట్లాడుతూ విలేజ్ పోలీసింగ్ వ్యవస్థ తో ప్రజలు మెరుగైన సేవలుఅంది సత్వరమే ప్రజా సమస్యల పరిష్కారం పొంద వచ్చనన్నారు. ప్రజలకు, పోలీసులకు మధ్య సత్స%శీ%బంధాలు ఏర్పాటుచ ేసుకోవడంతో నేరనియంత్రణసాధ్యంఅవుతుందని గ్రామప్ర జలకు అవగాహన కల్పించారు..గ్రామాలలోకి కొత్తగావచ్చేఅనుమానిత వ్యక్తులసమా చారంఎప్పటికప్పుడు గ్రామ ప్రజలు విలేజ్ పోలీస్ అధికారికి అందించడం ద్వారా గ్రామాల్లో జరిగే నేరాలు నిరోధించడాని కిఉపయోగ పడుతుందన్నారు. గ్రామంలో ఏలాంటి సమస్య ఉన్న విపిఓ కు తెలియజేస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి మీ సమస్యలను సత్వరమే పరిష్కారించడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రజలు సైబర్ మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ ద్వారా గాని మీసేజ్ ల ద్వారా గాని మీ వ్యక్తిగత సమాచారం అడిగితే ఎట్టి పరిస్థితులలో ఎవరికిఅందించకూడదన్నారు. అలాగే యువత మాదక ద్రవ్యాలకి అలవాటుపడి చెడు వ్యసనాలకు అలవర్చుకోకుండా ఉండి గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలవాలని అయన కోరారు .గ్రామంలో ఎవరైనా గాంజా,మాదకద్రవ్యాలు క్రయ విక్రయాలు చేస్తే వెంటనే సమాచారం అందించాలని మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడుతాయన్నారు. పోలీస్ శాఖలో ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో గ్రామంలో ముగ్గురికి ఉపాధి అవకాశం కలిగినందుకుఎస్పీ అభినందనలుతెలిపారు.యువత గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తూ గ్రామానికి మంచి పేరు తెచ్చుకోవాలని ఈ సందర్భంగాసూచించారు. ఈకార్యక్రమంలోమిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు, రూరల్ సిఐ పి.యం.డి ప్రసాద్,ఎస్ఐ కృష్ణయ్య, వీపీఓ సైదిరెడ్డి,మాజీ జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ మోసిన్ అలీ తోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు జన్మదిన వేడుకలు


**హుజుర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

సూర్యాపేట జిల్లా మండల కేంద్రమైన మఠంపల్లి లో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య జన్మదిన వేడుకలు బుధవారం మఠంపల్లి మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మన్నెం మాట్లాడుతూ ఉద్యమం లో అలుపెరుగనిపోరాటాలు చేసి ఉద్యమం ద్వారా తెలంగాణ రాష్టాన్ని సాధించిన పార్టీ లో విధేయుడు గా పనిచేస్తున్న పిచ్చయ్య రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆయన ఆకాంక్షిచారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య మాట్లాడుతూ నేను నమ్ముకున్న పార్టీ కి విధేయుడుగా పనిచేస్తూ అందరివాడిగా ముందుకు సాగుతానని అన్నారు. ఈకార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ కి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com





# ఈ అందాల నటి పెళ్లి వేడుకలు షూరూ

## కాబోయే భర్తతో క్యూట్ పోజులు

మాట, వినికిడి శక్తి లేకపోయిన తన టాలెంట్‌తో మంచి నటిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించింది నటి అభినయ. తమిళనాడుకు చెందిన ఈమె తెలుగులో కూడా చాలా చిత్రాలు చేసింది. 2008లో తెలుగులో వచ్చిన 'నేనింతే' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ఈ ముద్దుగుమ్మ ఇందులో చిన్న పాత్రలో కనిపించి అలరించింది. ఆ తర్వాత కింగ్, శంభో శివ శంభో, దమ్ము, ఢమరుకం, జీనియస్, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, ధృవ, రాజుగారి గది 2, సీతా రామం, ది ఫ్యామిలీ స్టార్ వంటి చిత్రాల్లో తన నటనతో ఎంతగానో మెప్పించింది. తమిళంలో ఆమె నటించిన 'నాడోడిగల్' చిత్రానికి గాను బెస్ట్ డెబ్యూ యాక్ట్రెస్ విభాగంలో ఫిల్మ్ ఫేర్ అవార్డును కూడా అందుకుంది.



# ఫస్ట్ హాఫ్ డబ్బింగ్ పూర్తి



'ది ఫ్యామిలీ స్టార్' తర్వాత విజయ్ దేవరకొండ హీరోగా సినిమా రాలేదు. మధ్యలో 'కల్కి 2898 ఏడీ'లో అర్జునుడిగా మెరిశారు విజయ్. సోలో హీరోగా ఆయన నటించే సినిమాకోసం అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో 'కింగ్‌డమ్' సినిమా చేస్తున్నారు విజయ్. ఈ సినిమా విడుదలపై అభిమానుల్లో రకరకాల అనుమానాలు నెలకొని ఉన్నాయి. ఈ నేపథ్యంలో వారి అనుమానాలన్నింటినీ పటాపంచలు చేస్తూ తన ఇన్‌స్టాలో ఓ స్టోరీ పెట్టారు విజయ్ దేవరకొండ. 'ప్రస్తుతం 'కింగ్‌డమ్' డబ్బింగ్ పనులు జరుగుతున్నాయి. ఫస్ట్ హాఫ్ డబ్బింగ్ చెప్పేశా. గౌతమ్ ఓ వండర్ క్రియేట్ చేశాడు..' అని ఆ పోస్ట్‌లో రాసుకొచ్చారు. డబ్బింగ్ థియేటర్‌లో దర్శకుడు గౌతమ్ తిన్ననూరి, తాను చర్చించుకుంటున్న ఓ ఫొటోని కూడా ఈ స్టోరీతోపాటు ఆయన షేర్ చేశారు. ఈ పోస్ట్ చూసి రౌడీ ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమాలో విజయ్ దేవరకొండ పాత్ర వేరే లెవల్లో ఉంటుందని ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్ చెబుతోంది. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అనిరుధ్ రవిచంద్ర్, నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య.

# కల ఆధారంగా కథ

'కార్పొరేట్ హాస్పిటల్స్‌లో జరిగే మోసాలను ఈ చిత్రంలో చూపించాం. డాక్టర్స్, పేషెంట్స్‌కు మధ్య ఉండే వ్యవస్థ సరిగ్గా పనిచేయకపోతే ఎలాంటి దుష్ఫలితాలు సంభవిస్తాయో తెలియజెపుతున్నాం' అన్నారు సుమయ రెడ్డి. ఆమె కథానాయికగా నటిస్తూ నిర్మాతగా, రచయితగా కూడా పనిచేసిన 'డియర్ ఉమ' చిత్రం ఈ నెల 18న విడుదలకానుంది. రాజేష్ మహాదేవ్ దర్శకుడు.ఈ సందర్భంగా కథానాయిక, నిర్మాత సుమయ రెడ్డి మంగళవారం విలేకరులతో ముచ్చటించారు. కరోనా సమయంలో ప్రతీ రోజు తనకు ఓ కల వచ్చేదని, అది వెంటాడుతున్నట్లుగా అనిపించేదని, ఆ కల ఆధారంగా కథ రాసుకున్నానని తెలిపారు. ఫిక్షనల్ కథే అయినా ఇందులో చక్కటి సామాజిక సందేశం ఉంటుందని, ప్రజల్ని చైతన్యవంతం చేసేలా ఉంటుందని చెప్పారు. రాజ్ తోట కెమెరా విజువల్స్, రథన్ సంగీతం ప్రధానాకర్షణలుగా నిలుస్తాయని సుమయ రెడ్డి పేర్కొన్నారు.

# సినిమాకొచ్చిన బజ్ చూస్తుంటే భయం వేస్తుంది

'శివశక్తి పాత్ర, 'ఓదెల 2' సినిమా నా కెరీర్‌లో చాలా స్పెషల్. 20ఏళ్లుగా ఎన్నో ప్రొడక్షన్స్‌లో పనిచేశా. కానీ ఇంత పాషన్ వున్న ప్రొడ్యూసర్స్‌ని, క్రియేటర్స్‌ని చూడలేదు. ఇలాంటి టీమ్ అరుదుగా దొరుకుతుంది. ఈ సినిమాలో భాగం కావడం అదృష్టంగా భావిస్తున్నా. 17వ తేదీ కోసం అందరితోపాటు నేను కూడా ఆతృతగా ఎదురుచూస్తున్నా' అని తమన్నా అన్నారు. ఆమె ప్రధాన పాత్రలో నటించిన సూపర్ నాచురల్ థ్రిల్లర్ 'ఓదెల 2'. అశోక్‌తేజ దర్శకుడు. సంపత్‌నంది దర్శకత్వ పర్యవేక్షణ చేస్తూ.. డి.మధుతో కలిసి ఈ సినిమాను నిర్మించారు. ఈ నెల 17న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హీరో శర్వానంద్ అతిథిగా విచ్చేసి చిత్ర యూనిట్‌కి శుభాకాంక్షలు అందించారు.



# మళ్లీ యాక్షన్ షురూ!

మహేష్‌బాబు, రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్ వరల్డ్ యాక్షన్ అడ్వెంచర్ మూవీకి సంబంధించిన అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఒడిశాలోని పర్వత ప్రాంతాల్లో జరిపిన తొలి షెడ్యూల్‌లో ప్రధాన తారాగణంపై కీలక ఘట్టాలను తెరకెక్కించారు. ఆ తర్వాత షూటింగ్‌కు కాస్త విరామాన్ని ప్రకటించింది చిత్రబృందం. ఈ గ్యాప్‌లో మహేష్‌బాబు, రాజమౌళి ఇద్దరూ విదేశాలకు వెళ్లారు. ఇటలీ విహార యాత్రకు వెళ్లిన మహేష్‌బాబు మంగళవారం హైదరాబాద్‌కు తిరిగొచ్చారు. 'ఆర్ఆర్ఆర్' డాక్యుమెంటరీ ప్రచారం కోసం రాజమౌళి కుటుంబ సభ్యులతో కలిసి జపాన్ వెళ్లారు.





# పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాలు సద్వినియోగం చేసుకోవాలి

## పశుసంవర్ధకశాఖ ఎడి శంకర్ రావు





**మిర్యాలగూడ, ఏప్రిల్ 16 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పశుసంవర్ధక శాఖ డివిజన్ పరిధిలో ఈ నెల 16 నుండి మే 15 వరకు అన్ని గ్రామాలలో ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్టు మిర్యాలగూడ పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శంకర్ రావు తెలిపారు. మిర్యాలగూడ మండలంలోనీ సుబ్బారెడ్డి గూడెం, పట్టణంలోని రాంనగర్ బంధం, ఏడుకోట్లతండాలలో పశువులకు టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలో సుమారు 614 పశువులకు టీకాలు వేసారని ఆలగడప, తుంగపాడు వైద్యాధికారులు డాక్టర్ నాయిని దుర్గారమాదేవి, డాక్టర్ చింత జ్ఞానేశ్వర్ ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో జెవిఓలు ఎండి.జానీ పాషా, కృష్ణ ఎల్ఎస్ఎలు శ్రీకాంత్, సుభానా, రమ్య ,నాగేందర్, నాగరాజు ఓఎస్ నరసయ్య, నారాయణ శ్రీను, ప్రభాకర్, సందీప్, విజయేందర్, అశోక్, హరి పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కమిటి ఎన్నిక

## తిరుమలగిరి మండల కోఆర్డినేటర్ గా ఎర్ర యాదగిరి

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**



తిరుమలగిరి మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఈ రోజు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్, అభియాన్, మండల కోఆర్డినేటర్ గా తాటిపాముల గ్రామానికి చెందిన ఎర్ర యదగిరి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికకు సహాకరించింన తుంగతుర్తి



నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేల్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మండల అధ్యక్షులు ఎల్సోజ్ నరేష్ కు నా ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ తిరుమలగిరి మండల కోఆర్డినేటర్ గా నాపైన పెట్టిన బాధ్యతను ప్రజలలోకి తీసుకెల్లి జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్, కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో నిర్వహించి ప్రజలకు చేరే విధంగా కృషి చేస్తాను అని అన్నారు . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్, జిల్లా యువజన ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, తుంగతుర్తి నియోజక వర్గం యువజన సంఘం ఉపాధ్యక్షులు బాకీ సజ్జన్, మండల యువజన అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్, తుంగతుర్తి ప్రెస్ క్లబ్ ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య, మండల యువజన ఉపాధ్యక్షులు బో%శీ%డ్ల వంశీ, పేరాల నరేష్,వార్డు ఇన్చార్జి పత్తేపురం సుధాకర్, మల్లయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు నాయిని కృష్ణ, భాస్కర్, రామోజి,శ్రీనివాస్, కిషన్, గదరా బోయిన లింగయ్య, బిచ్చ నాయక్, గజ్జి లింగయ్య,రాకేష్, జటోతు మోహన్, లకుపతి,యాకయ్య,నరేష్ తదితరులు నాయకులూ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన ప్రైవేటు టీచర్ కి ఆర్థిక సహాయం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం త్రీ టౌన్ ఏరియా పంపింగ్ వెల్ రోడ్ లో నివాసముండే కలకోట నరేష్ తెలంగాణ నారాయణ స్కూల్ లో గణిత ఉపాధ్యాయులుగా పని చేయుచున్నారు ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి రెండు కాళ్లకు ఆపరేషన్ చేయించడం జరిగింది ఈ విషయాన్ని గమనించిన తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు రామాల కాంతారావు సాగర్ వెంకట్ వెంకటేష్ అశోక్ శ్యాంసన్ సుధాకర్ మల్లికార్జున్ తదితరులు నరేష్ నీ పరామర్శించి ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ తరపున 16000 /- రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ



జిల్లాలో ఏ ప్రైవేట్ ఉపాధ్యాయునికి ఎటువంటి కష్టం వచ్చినా తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గాయపడిన ఉపాధ్యాయుడు త్వరగా కోలుకొని యధావిధిగా తన పని తాను చేసుకుంటూ ముందుకెళ్లాలని ఆత్మస్థైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ తాము సంఘానికి ఎంతో రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు.

# ఫోటోగ్రాఫర్, శ్రీనివాస్‌కి నంది అవార్డు






## తెలంగాణ భాష సంస్కృతికశాఖ సౌజన్యంతోసత్కారం

## మిర్యాలగూడ డివిజన్ లో మొట్టమొదటినందిఅవార్డు

**అక్షిత న్యూస్,మాడ్గులపల్లి:**

కృషి ఉంటే మనుషులుబుుషు లవుతారు..మహాపుర ుషులవుతారు అనే నానుడిని నిజం చేసి తాను చేస్తున్న వృత్తిని దైవంగా భావిస్తూ గత 25 ఏళ్లుగా నిబద్ధత తో ఫోటో గ్రాఫర్ వృత్తిలో రానిస్తూ మారుతున్నా కాలానికి అనుగుణంగా ఫోటో గ్రాఫర్ వృత్తిలో సాంకేతికతను అందిపుచ్చుకొని కస్టమర్ దేవుళ్ళఆధారభిమనాలను అందుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషాసాంస్కృతిక శాఖ సౌజన్యంతో అందిస్తున్న నం దిఅవార్డుకుఅర్హతపొందాడు మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామానికి చెందిన డా.మల్లయ్య కుమారుడు బొంగర్ల శ్రీనివాస్. ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్ గా పనిచేస్తున్న బొంగర్ల శ్రీనివాస్ కు తెలంగాణ ప్రభుత్వ భాషాసాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజాయుద్దనౌక గద్దర్,కూతురు వెన్నెల ,జూపాల కృష్ణారావు,డా. శ్రీనివాసరాజు చేతులమీదుగానంది అవార్డు అందుకున్నారు. ఈసంద ర్భంగా ఫోటోగ్రాఫర్, నందిఅవార్డు గ్రహీత శ్రీనివాస్ మాట్లాడుతూ నవమాసాలు మోసికనిపెంచి విద్యబుద్దులు నేర్పించి మంచి నడవడికనునేరి ్పనతనతల్లిదం డ్రులకు,జీవితకాలం రుణపడి ఉంటానన్నారు. 25 ఏళ్లుగా ఫోటోగ్రాఫర్ గాపనిచేస్తూజీవి తంలోఒడిదు డుకులుక ష్టనష్టాలన ుచెవిచూసివృత్తినే దైవంగా భావించి అంచలంచెలుగాఎదుగుతూ నేటికీ కొన్నివేల శుభకార్యాలను తన కెమెరాతోచిత్రీకరించడంజరిగిందన్నారు..ఫోటోగ్రాఫర్ వృత్తిలో తన నైపుణ్యం, ప్రతిభను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నందిఅవార్డుకు ఎంపిక చేసి గౌరవించి సత్కారం చేసి సన్మానించడం నాజీవితంలో మరువలేని రోజు అని అయన అన్నారు. తనకు ఇంతటి అరుదైన గౌరవం దక్కడం కోసం నాపై నమ్మకంతో ఇవేంట్స్ ను అప్పగించిన కస్టమర్ దేవుళ్ళకు నందిఅవార్డును అంకితం.చేస్తున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. నాపెన్నంటి ఉండి నా ఉన్నతికోసం పరితపించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలి పారు. నంది అవార్డును అందుకున్న శ్రీనివాసు ను వల్లూరి ఫౌండేషన్ అధినేత శ్రీనివాసరాజు ,తెలంగాణ సాంస్కృతిక శాఖ చైర్ పర్సన్ శ్రీ దైవజ్ఞ శర్మ,డా..పద్మినిదేవి, రామ కృష్ణగౌడ్, లతో పాటు తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామా ర్స్ సభ్యులు తదితరులు ఆశీర్వదించి అభినందించారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండల పరిధిలోని పెద్దాపురం గ్రామ శివారులో సమైక్య ఆధ్వర్యంలో బుధవారం ఐకెపి సెంటర్ ప్రారంభించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మార్వో దేవ్ సింగ్, ఎంపీడీవో శర్మ, మండల సమైక్య అధ్యక్షురాలు కమిటీ మెంబర్స్ ఇందిర పాల్గొని ఐకెపిస్ సెంటర్ ను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కల్లాల దగ్గరనే వరి ధాన్యం ఎండబెట్టుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటమ్మ, భవాని, ఏపీఎం వినోద్ కుమార్, ఏవో శివ, ఏఈఓ జగన్, సీసీలు మసన సత్యనారాయణ,శ్రీశైలం,నాగమ్మ, రైతులు దశరథ వెంకటయ్య, సైదయ్య, పాల్గొన్నారు.

# దుకాణాల తనిఖీ



**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో బుధవారం విజిలెన్స్ ఏసీబీ అధికారులు ప్రభుత్వ చౌక ధర దుకాణాలను తనిఖీ చేపట్టినారు రేషన్ షాప్ లో ఉన్న స్టాక్ రిజిస్టర్ పరిశీలించి. బయోమెట్రిక్ పరిశీలించినారు ఈ యొక్క కార్యక్రమంలో విజిలెన్స్ ఏసీబీ అధికారి ఎన్ యాదయ్య, అమీర్ పాష, ఎస్సై శ్రీనివాస్, డి టి నాగమణి, పాల్గొన్నారు.

# మహిళ పై యాసిడ్ తో దాడి చేసి హత్యాయత్నం చేసిన కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు జరిమాన

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

నాంపల్లి మండల పరిధిలోని దామెర గ్రామానికి చెందిన బచ్చనబోయిన (పిట్టల )మహేష్ తండ్రి పెద్దయ్య అదే గ్రామానికి చెందిన మహిళను వేధించి యాసిడ్ తో చంపేందుకు యత్నించగా బాధితురాలు నిందితుడు పిట్టల మహేష్ పైన నాంపల్లి పోలీస్ స్టేషన్లో ఇచ్చిన పిర్యాదు మేరకు సి ఆర్. నెంబర్.165/2018, ఎస్ సి. నెంబర్.17/2020 యు/ఎస్ 307, 326( ఏ), 354, 354(బి) ఐపీసీ అలాగే ఎస్ ఈ సి 3 (2) ( వి ఏ) యొక్క ఎస్సీ/ ఎస్టి ( పి ఓ ఏ) యాక్ట్-1989 యొక్క పిఎస్ క్రింద కేసు నమోదు చేసి ఛార్జ్ షీట్ కోర్టులో దాఖలు చేయగా నేడు నల్గొండ జిల్లా ఎస్సీ ఎస్టీ కోర్టులో నేరం రుజువు కావడంతో నిందితుడికి సెక్షన్ 307 ఐపీసీ (హత్యాయత్నం)కింద నేరానికి పదేళ్ల జైలు శిక్ష రూ.1000/- జరిమానా, సెక్షన్ 326- ఏ ఎల్ పిసి (యాసిడ్ దాడి)కింద పదేళ్ల జైలు శిక్ష మరియు రూ.1000/- జరిమానా రెండూ ఏకకాలంలో (10o10= 20 సంవత్సరాల జైలు శిక్ష మొత్తం జరిమానా మొత్తం 2000/-) విధించడం జరిగిందని, జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో సరైన ఆధారాలను సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు సమర్పించి నిందితునికి శిక్ష పడే విధంగా కృషి చేసిన అప్పటి విచారణ అధికారులు ఎస్.మహేశ్వర్, ఎస్ డి పి ఓ, దేవరకొండ, డి.విజయ్ కుమార్, ఎస్సైఆఫ్ పోలీస్, పిఎస్ నాంపల్లి , ప్రస్తుత ఏ ఎస్ పి పి.మౌనిక, ఐపీఎస్ దేవరకొండ, సీఐ డి.రాజు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, నాంపల్లి సర్కిల్, ఎస్ హెచ్ ఓ ఎం.శోభన్ బాబు, సబ్-ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఏపీపీఆర్.అఖిల, సి డి ఓ బి.సైదులు, లైజన్ అధికారులు ఎస్పీ అభినందించారు.

# వ్యవసాయరంగంపై ఆసక్తిని పెరగాలి

**కరీంనగం అక్షిత న్యూస్:**

శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతున్నా నేడు యువత పట్టణాల్లో ఉద్యోగాలు చేసేందుకే అధికంగా ఆసక్తిని చూపుతున్నారని కృషి విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు అన్నారు. పిల్లల తల్లిదండ్రులు అదే రీతిలో ఉన్నారని తెలిపారు. తరచూ వ్యవసాయ నైపుణ్యతపై శిక్షణ నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంతంలో రైతాంగానికి సరైన అవగాహన లేక, సేద్యంలో పలురకాలుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామీణ యువతకు సేద్యంలో మెలకువలు, తక్కువ వ్యయంతో అధిక దిగుబడి, మార్కెటింగ్, సేంద్రియ సేద్యం, తెగుళ్ల గుర్తింపుతో పాటు అంశాలపై కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు శిక్షణను ఇస్తారన్నారు. రైతుల ఆత్మహత్యలకు కారణాలను అన్వేషించాలని సూచించారు.

# అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా పాలన

## అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

**గుంటూరు, అక్షిత న్యూస్:**

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రిచంద్రబాబు పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే జివి ఆంజనేయులు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. రాష్ట్రం ఎటువంటి పరిస్థితుల్లో ఉందో ప్రజలకు వివరించి, పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం ఏవిధంగా కష్టపడుతున్నదో తెలియజేయాలని సూచించారు. పరిశ్రమల స్థాపనతో ఉద్యోగాల కల్పన సాధ్యమవుతోందని, ఆ దిశగా ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు.

# లాభదాయక పంటలపై ప్రోత్సాహం

**కడప, అక్షిత న్యూస్:**

జిల్లాలో ఆరుగాలం కష్టపడి పంటలు సాగు చేసే అన్నదాతకు మంచి ఆదాయం వచ్చేలా ప్రణాళిక రూపొందించాలని వ్యవసాయాధికారులు అన్నారు. ఇదివరకు సాగు చేసే పంటలతో రైతు ఎలాంటి లాభ నష్టాలను చవి చూశారు, అందుకు కారణాలను కూడా సదరు ప్రణాళికలో ప్రధానంగా ప్రస్తావించాలని ఆదేశించారు. వరి, వేరుసెనగ, పత్తి, మినుము, సజ్జ, జొన్న, తదితర పంటలు జిల్లాలో సాగు చేస్తుంటారని అన్నారు. మట్టి నమూనాలు సేకరించి ప్రయోగ శాలలకు పంపాలని, పంపిన నమూనాలకు పరీక్షలు పూర్తి చేయాలన్నారు. ఏప్రిల్‌లో వ్యవసాయాధి కారులు పొలం బాట పట్టాల్సి ఉంటుందన్నారు. వచ్చే ఖరీఫ్‌లో రైతులు ఏ పంటలు సాగు చేస్తే నష్టపోకుండా ఉంటారు. ఏ ప్రాంతంలో ఏ పంటలు సాగు చేయాలి, తదితర అంశాలతో వ్యవసాయాధి కారులు ప్రణాళిక తయారు చేసి జేడీ కార్యాలయానికి పంపాలన్నారు. ఆయా మండల వ్యవసాయాధి కారులు తమ ప్రాంతాల్లో ఏ పంటలు బాగా సాగు చేస్తారు, అక్కడ ఆ పంటలకు భూమి అనుకూల మైనదేనా? అనేది గమనించి ప్రణాళికలో పేర్కొనాలన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

ప్రజా హక్కుల రక్షణ కమ్యూనిస్టుల బాధ్యత



వార్త 8లో

www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

గురువారం, 17 ఏప్రిల్ 2025 పేజీలు : 8

# తాగునీటి ఇబ్బందులుండొద్దు

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

అన్ని గ్రామాలు, తండాలలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.బుధవారం ఆమె నల్గొండ జిల్లా, మర్రిగూడ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిడిఓ, సంబంధిత అధికారులతో తాగునీరు, ఉపాధి హామీ, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.వేసవిలో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడకూడదని, అందువల్ల గ్రామాలు, తండాలలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు.



వార్త 2లో



## గోడౌన్ లను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

వార్త 8లో



## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

వార్త 8లో

## సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన పరకాల ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

బుధవారం గీసుకొండ మండల కేంద్రంలో దౌడు సంపత్ రాజకుమారి సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో జిల్లా కలెక్టర్ సత్య శారద అధికారులతో కలిసి పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి భోజనం చేశారు. ఇంటి యజమానులు వీరి ఆతిథ్యానికి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టి సాధారణ కుటుంబం కూడా సన్న బియ్యని రోజువారీ ఆహారంగా తీసుకుంటూన్నామని ఆనందం వ్యక్తం చేశారు.



# పునరావాస కేంద్రాలకు స్థలాలు గుర్తించాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



వార్త 2లో



## అనవసర శస్త్ర చికిత్సలు చేయొద్దు

వార్త 8లో

# తాగునీటి ఇబ్బందులుండొద్దు

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

అన్ని గ్రామాలు, తండాలలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను



ఆదేశించారు.బుధవారం ఆమె నల్గొండ జిల్లా, మర్రిగూడ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిడిఓ, సంబంధిత అధికారులతో తాగునీరు, ఉపాధి హామీ, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.వేసవిలో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడకూడదని, అందువల్ల గ్రామాలు, తండాలలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. తాగునీటి పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైతే తక్షణమే సమస్యను పరిష్కరించాలని, మండల స్థాయిలో వీలుకాని సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మండలంలో ఉన్న గ్రామాలు, తండాలకు మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్న తాగునీటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకం కింద ఎక్కువ మంది కూలీలు పనులకు హాజరయ్యేలా చూడాలని, గుర్తించిన పనులు చేపట్టేందుకు కూలీలకు అవగాహన కల్పించి ఎక్కువ మంది పనులకు హాజరయ్యేలా చూడాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం అన్ని పనులు పూర్తిచేయాలని, నియోజకవర్గ అధికారుల నియామకం ,అలాగే 200 ఇండ్లకు ఒక అధికారి నియామకం, జాబితా పరిశీలన , తదితర అంశాలపై సమీక్షించారు .అంతకు ముందు జిల్లా కలెక్టర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించి ఆస్పత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలపై డాక్టర్లతో మాట్లాడారు .చండూరు ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడివో మునయ్య, తదితరులు ఉన్నారు.

# పునరావాస కేంద్రాలకు స్థలాలు గుర్తించాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

శివన్న గూడెం రిజర్వాయర్ కింద ముంపునకు గురయ్యే గ్రామాల స్థానంలో ఏర్పాటు చేయనున్న పునరావాస కేంద్రాలకు 2 రోజుల్లో స్థలాన్ని గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె చండూరు ఆర్డీవో కార్యాలయంలో చండూరు ఆర్డీవో శ్రీదేవి, దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి ,ఇతర అధికారులతో వివిధ అంశాలపై సమీక్షించారు.ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా శివన్న గూడెం రిజర్వాయర్ కింద భూసేకరణ ,తదితర అంశాలను జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా శివన్నగూడెం రిజర్వాయర్ లో ముంపునకు గురవుతున్న చర్లగూడెం, వెంకేపల్లి ,వెంకేపల్లి తండాలు ముంపునకు గురవుతుండగా, వీటి స్థానంలో పునరావస కేంద్రాల నిర్మాణానికి సుమారు 80 ఎకరాల స్థలం అవసరం ఉన్నట్లుగా గుర్తించినట్లు రెవెన్యూ అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు జిల్లా కలెక్టర్ స్పందిస్తూ 2 రోజుల్లో స్థలాన్ని గుర్తించి ప్రతిపాదనలు పంపించాలని చెప్పారు.తాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చండూర్ ఆర్డీవో కార్యాలయానికి ఇన్వర్టర్ ను మంజూరు చేశారు.



# ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ విధిగా పోషకాహారం తీసుకోవాలి

**-గర్భిణీ స్త్రీలు, బాలింతలు పోషకాహారంపై నిర్లక్ష్యం వహించవద్ద**

**-ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ విధిగా పోషకాహారం తీసుకోవాలి.**

**-జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్.**

**దుబ్బాక, అక్షిత ప్రతినిధి:**




మండల కేంద్రంలోనిరాయపోల్ రైతు వేదిక కార్యాలయంలో పోషణ పక్షం సందర్భంగా మండల స్థాయి అంగన్వాడీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని పౌష్టికా ఆహారానికి సంబంధించిన స్టాల్స్ ను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ కు ఐసిడిఎస్ సిబ్బంది ఘనస్వాగతం పలికారు.చిన్న పిల్లలకు పలు రకాల పౌష్టికార స్వీట్లను స్వయంగా ఆమెనే తినిపించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. బిడ్డ పుట్టినప్పటి నుంచి జీవితాంతం వరకు పోషకాహారం తీసుకోవడం ప్రతీ ఒక్కరికి అవసరమన్నారు. చిరుధాన్యాలతో సమతుల ఆహారం లభిస్తుందని స్పష్టం చేశారు. గర్భిణీ స్త్రీలు పోషకాహారం తీసుకుంటేనే బిడ్డ ఆరోగ్యంగా జన్మిస్తుందని తెలిపారు. అలాగే పాప పుట్టిన వెంటనే ముర్రు పాలు తాగించాలని పేర్కొన్నారు. కనీసం రెండేళ్ల వరకు పిల్లలకు పాలు ఇవ్వాలని చెప్పారు. బాలింతలు విధిగా పౌష్టికాహారం తీసుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు.చిరుధాన్యాలు తల్లి బిడ్డకు ఎంతో అవసరంఅంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అందించేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పౌష్టికాహారం పెంపొందించడానికి ఆకుకూరలు, పల్లీలు, నువ్వులు బెల్లం వస్తువులు, వివిధ రకాల చిరుధాన్యాలు తీసుకుంటే తల్లి బిడ్డకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. పాలకూర, మునిగాకు, పొప్పెడ, రాగి, బెల్లం లడ్డూలు తదితర వాటిని గర్భిణీలు తీసుకుంటే రక్తహీన పరిస్థితి ఉండదని తెలిపారు.అంగన్వాడీల ద్వారా అందిస్తున్న పథకాలను వినియోగించుకొని చిన్నారులను అంగన్వాడీల్లో చేర్పించాలని తల్లులకు సూచించారు. రాయపోల్ మండలవ్యాప్తంగా అంగన్వాడీ సెంటర్లు చాలా మంచిగా నడుస్తున్నాయని. ప్రతీ సెంటర్లో ఎండాకాలం అయినందున ఫ్యాన్లు ఫిటింగ్ చేయాలని ఎంపీడీవో బాలయ్యకు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఐసీడీఎస్ సీడీపీఓ సరిత, మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్, ఎంపీడీవో బాలయ్య, ఎంఈఓ సత్యనారాయణరెడ్డి, ఐసీడీఎస్ సూపర్వైజర్ అనురాధ, షబానా, ఎంపీఓ శ్రీనివాస్, ప్రభుత్వ వైద్యాధికారి బల్ల మహారాజు, ఎస్సై వికుర్తి రఘుపతి, పోషణ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్లు కిరణ్, రామ్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు తల్లులు గర్భవతులు చిన్నారులు పాల్గొన్నారు.



# ఆరెంజ్ పాలీ క్లినిక్ ప్రారంభం.





## ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి ఎమ్మెల్యే..

**అక్షిత న్యూస్ / గాజులరామారం:**

ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, నూతనంగా నిర్మించిన "డాక్టర్ ఆరెంజ్ పాలీ క్లినిక్" ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ఘనంగా ప్రారంభించారు. ఈ క్లినిక్ షాపూర్ నగర్ ప్రధాన రహదారిలో స్థాపించబడినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ.ప్రజల సేవే నాకు ప్రథమ లక్ష్యం. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ క్లినిక్ ఏర్పాటైనందుకు సంతోషంగా ఉంది. సమాజంలో మంచి సేవల ద్వారా మంచి పేరు పొందాలని ఆసుపత్రి నిర్వాహకులు ప్రయత్నించాలి" అన్నారు. క్లినిక్ ప్రారంభ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, హేమలత సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పలువురు నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు హాజరయ్యారు..

# అకాల వర్షం.. రైతులకు అపార నష్టం



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

మండలంలోని నీర్నెముల గ్రామంలో మంగళవారం ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది. ఈదురుగాలులతో కురిసిన వానకు వరి పంట నేలరాలింది. వడ్లు పూర్తిగా రాలిపోవడంతో యజమానులకు తీవ్ర నష్టం వాటిల్లింది. అలాగే పలుచోట్ల పంటలు దెబ్బతిన్నాయి. వరి పంటలను భువనగిరి



ఏడిఏ బి వెంకటేశ్వర్లు దెబ్బ తిన్న పంటపొలాలను పరిశీలించారు. పంట తీవ్రతను అంచనా వేసి, నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి నష్టపోయిన రైతులందరిని ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఏఓ ఏజాజ్ అలీ ఖాన్, ఏఈఓఎస్ కిరణ్ వెంకన్న, శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పట్టణంలోని పెద్దమ్మగడ్డ వద్ద బుధవారం రాత్రి చేర్యాల ఎస్ఐ నీరేష్ ఆధ్వర్యంలో వాహనాలను పోలీసులు విస్తృతంగా తనిఖీ చేస్తుండగా, రహదారి నుండి రాకపోకలు సాగిస్తున్న ప్రతి వాహనాన్ని నిలిపి, డ్రైవర్లను బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ నీరేష్ మాట్లాడుతూ.. మీ కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని మద్యం సేవించి వాహనాలు నడప రాదని సూచించారు. వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలు ఉండాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ ఎవరు డ్రైవింగ్ చేయకూడదన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, ఫోర్ వీల్ వాహనదారులు సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## నిండు ప్రాణాన్ని బలిగొన్న వాటర్ ట్యాంకర్....



**మాదాపూర్ అక్షిత ప్రతినిధి, :**

ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరిని నిర్లక్ష్యంతో వేగంగా నడుపుతున్న వాటర్ ట్యాంకర్ ఢీ కొట్టడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న గర్భిణి మహిళ అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తి గాయాలపాలయ్యాడు. ఈ సంఘటన బుధవారం మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మాదాపూర్ కు చెందిన శ్రీనివాస్ (40) వాటర్ సప్లై చేసేందుకు నిర్లక్ష్యంతో వాటర్ ట్యాంకర్(టి ఎస్ 12 యూడి 9580) ను వేగంగా నడుపుతున్నాడు. పర్వత్ నగర్ లో నివాసం ఉంటున్న మనీష్ కుమారి(24) అదే మార్గం లో ద్విచక్ర వాహనం(స్ప్లెండర్ ప్లస్ టి జి 08 ఈ 0415) పై దవాఖానకు వెళుతుండగా వాటర్ ట్యాంకర్ వెనకాల నుండి వేగంగా వచ్చి ఢీ కొట్టింది. దీంతో మనీష్ కుమారి అక్కడికక్కడే మృతి చెందగా ద్విచక్ర వాహనాన్ని నడుపుతున్న వ్యక్తి కి గాయాలయ్యాయి. దీంతో పోలీసులు ట్యాంకర్ డ్రైవర్ ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకొని డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు.

## ఎస్ఎంకె బ్రాండ్ స్టోర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

దుల్మిట్ట గ్రామానికి చెందిన మని సాయి, అంజు శర్మలు ఇరువురు కలిసి చేర్యాల పట్టణంలో ఎస్ఎంకె బ్రాండ్ స్టోర్ ను ఏర్పాటు చేయగా, బుధవారం జనగామ శాసన సభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి చేర్యాల పట్టణానికి విచ్చేసి ఎస్ ఎంకె బ్రాండ్ స్టోర్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ భగవంతుని దయవల్ల మీ వ్యాపారం అభివృద్ధి దిశలో సాగాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు బిఆర్ఎస్ చేర్యాల పట్టణ నాయకులు, బ్రాండ్ స్టోర్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు కార్యక్రమం

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**



పోలీసు కళాబృందం ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు అనే కార్యక్రమం బుధవారం రాత్రి సిద్దిపేట జిల్లా చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని " పోతిరెడ్డిపల్లి " గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చేర్యాల సీఐ శ్రీను, ఎస్ఐ నిరేష్ మాట్లాడుతూ సైబర్ నేరాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకు అధికారులు అని ఫోన్ చేస్తే నమ్మవద్దు అని, ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ముఖ్యంగా యువకులు క్రికెట్ బెట్టింగ్, ఆన్లైన్ గేమ్స్, వంటివి ఆడి జీవితాలు నాశనం చేసుకోవద్దని, స్కూల్ కాలేజీకి వెళ్లే పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు గమనించాలని అన్నారు. గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు గురించి గ్రామ ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు. అనంతరం మూఢనమ్మకాలు,రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, సామాజిక రుక్మతల గురించి సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు శ్యామ్ సుందర్, ప్రసాద్, కనకయ్య, బిక్షపతి నాటకం, పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో సుబ్లేడు ఎం వెంకటాయపాలెంలను మండలాలుగా ప్రకటించాలి

## -తెలంగాణ జన సమితి పార్టీ డిమాండ్

## -సుబ్లేడు మండలానికి జర్నలిస్ట్ సోయాబుల్లా ఖాన్ పేరు పెట్టాలి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో సుబ్లేడు ఎం వెంకటాయపాలెంలను మండలాలుగా ప్రకటించాలని తెలంగాణ జన సమితి పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఖానాపురంలో నూర్ రెసిడెన్సీ లో తెలంగాణ జన సమితి నేతల మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు జిల్లా అధ్యక్షులు సర్దార్ హుస్సేన్ ఖమ్మం నగర అధ్యక్ష కార్యదర్శులు బెల్లంకొండ నాగేశ్వరావు షేక్ మహబూబ్ బాషా లు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులు ఉద్యమాన్ని నడిపించి అసాధ్యాన్ని సుసాధ్యం చేసి తన మేధాశక్తితో రాష్ట్రాన్ని సాధించి పెట్టిన నాటి జేఏసీ ఛైర్మెన్ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండ రామ్ సార్ ను కేబినెట్ లోకి తీసుకొని విద్యాశాఖ ఇవ్వాలన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక గిరిజనులను పోలీసులు కాల్చి చంపుతున్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేసి అమాయక గిరిజనులు మావోలను కాల్చి చంపటం ఆపి వారి ప్రాణాలు కాపాడాలన్నారు. అమిత్ షా ఏదో కట్ ఆఫ్ డేట్ పెట్టాడని పోలీసులు ఆయన సింపతీ పొందటం కోసం అమాయక గిరిజనులను పశువులను కాల్చి చంపినట్టు చంపుతున్నారు. ఆదివాసులను అడవి నుంచి తరిమేసి అక్కడున్న ఖనిజ సంపదను దోచుకునేందుకు కుట్ర లో భాగమే ఆపరేషన్ కగార్ అని అన్నారు. ఖమ్మం జిల్లాలో తెలంగాణ జన సమితి పార్టీ అన్ని మండలాల గ్రామాల్లో విస్తరిస్తున్నామని అన్ని మండల కమిటీలు పూర్తయినయని తెలిపారు. పార్టీకి సంబంధం లేని వారు టీజేఎస్ పార్టీ కన్వీనర్ గా చెప్పుకుంటున్నారని అలాంటి వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బానోత్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# క్రికెట్ అకాడమీని ప్రారంభించిన కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్ లు



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ రాయదుర్గం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గేమ్ ఆన్ క్రికెట్ అకాడమీ ప్రారంభోత్సవంలో భాగంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాలు ముఖ్య అతిదులుగా పాల్గొని క్రికెట్ అకాడమీ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు క్రికెట్ ఆడిన అనంతరం మాట్లాడుతూ క్రీడలకు తల్లితండ్రులు బాల్యం నుండే పిల్లలను ప్రోత్సాహించాలని. పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి అవసరమైన శిక్షణ ఇవ్వడం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మొహమ్మద్ తౌఫిక్, అర్జున్ మరియు దారుగుపల్లి నరేష్, శ్యామ్లెట్ పాండు, సలావుద్దీన్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# తైబజార్ వేలంపాట.

### తై బజార్ వేలంపాటలో 23 లక్ష్యలకు దక్కించుకున్న మహిళ..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**



దుండిగల్ పురపాలక లో తైబజార్ వేలంపాట బుధవారం మున్సిపల్ స్పెసెల్ ఆఫీసర్ ఛాంబర్ లో కమీషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ సమక్షంలో జరిగింది, ఐదుగురు పాల్గొనగా అమీగో ఎంటర్ప్రైజెస్ కు చెందిన ఎన్ సత్యవతి అత్యధికంగా 23 లాక్ష్యలకు పాడి దక్కించుకున్నారు, ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ. దుండిగల్ మున్సిపాలిటీలో తై బజార్ వేలంపాట లో 23 లక్షలు రావడం చరిత్రలో కూడా లేదు అన్నారు. ఈ 23 లక్షల లో మూడు రోజులలో 50% పేమెంటు అమౌంట్ చేయాలి అందులో వాళ్ళ అగ్రిమెంట్స్ అన్ని తీసుకోవాలి మున్సిపాలిటీలో తై బజార్. నిబంధనలకు లోబడి వాళ్లు పని చేయాలి. అన్నారు. ఆలస్యంగా జరిగిన అనుకున్న ఫలితం సాదించామన్నారు, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ జి. ప్రభాకర్, మేనేజర్ బి. లక్ష్మయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు..



# నిరసనలు దీక్షలతో జర్నలిస్టుల సమస్యలు జటిలం,ఐకమత్యంతో హక్కులు సాధించుకోవాలి

## మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి



**అక్షిత ప్రతినిధి..**

బుదవారం వరంగల్ జర్నలిస్టులు ఓ సిటీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసి తమకు డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా మురళీధర్ రావు స్పందించి త్వరలోనే జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరలోనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. నిరసనలు దీక్షలతో ఏమి సాధించలేరని మురళీధర్ రావు అన్నారు. నూతనంగా ఎన్నికైన వరంగల్ జిల్లా జర్నలిస్టు యూనియన్ల నాయకులు కొండా మురళీధర్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజానికి దిక్సూచిగా నిలవాలని అసత్యాలను రాయకూడదన్నారు. కొందరు అసత్యాలను ప్రచారం పనిగా పెట్టుకున్నారని, తద్వారా అవమానాలకు గురైన వారు ఆత్మహత్యలు చేసుకుంటున్న ఘటనలను గుర్తు చేశారు. నియోజకవర్గంలో పనిచేసే జర్నలిస్టులలో చాలా మంది పేదరికంలో ఉన్నారని, వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్ట్‌యూనియన్ నాయకులు ఐక్యంగా ఉండి కూర్చొని లిస్టు తయారు చేసి ఇవ్వాలని, దానిని సీఎం దృష్టికి తీసుకెళ్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఆయన చేతులు మీదుగా ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. అంతేతప్ప ఎవరి దారిన వారు పోయి ఇష్టానుసారంగా చేస్తామంటే చేసేదేమీ లేదన్నారు. అదేవిధంగా లక్ష్మీపురం జర్నలిస్ట్ భవన్లో ప్రెస్ క్లబ్ కూడా ఏర్పాటు చేయిస్తానని చెప్పారు. జర్నలిస్ట్ భవన్ పై మరో అంతస్తు నిర్మించి ఇస్తానన్నారు. మంచి చెడు, ఏమైనా సాధక బాధకాలు, లాభనష్టాలు ఉంటే యూనియన్ నాయకులు కూర్చుని సరిచేసుకొని ముందుకు నడవాలని సూచించారు. ఇంకా ఏదైనా కావాలంటే నా దృష్టికి తీసుకొస్తే నా వంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు.

# హైదరాబాద్‌లో మరోసారి డ్రగ్స్ కలకలం...



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

నగరంలో మరోసారి డ్రగ్స్ కలకలం రేగింది. గచ్చిబౌలి పోలీసు స్టేషన్ పరిధిలోని శరత్ సిటీ మాల్ వద్ద భారీ ఎత్తున రంగారెడ్డి జిల్లా టాస్కోఫోర్స్ పోలీసులు డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. ఉత్తరప్రదేశ్ మాజీ సీఎస్ కుమారుడు వద్ద నుంచి డిస్ట్రిక్ట్ టాస్కోఫోర్స్ టీమ్ మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తుంది. అయితే డీటీఎఫ్ టీం నిందితుడిని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించగా.. డీటీఎఫ్ టీమ్ తో వాగ్వాదానికి దిగినట్లు చెబుతున్నారు.అయితే అతను ఎక్కడి నుంచి డ్రగ్స్ తీసుకువచ్చాడు. ఎవరికి డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడన్నదానిపై సంబంధిత అధికారుల ఆరా తీస్తున్నారు. ఉత్తరప్రదేశ్ మాజీ సీఎస్ కుమారుడు కావడంతో.. గోప్యంగా విచారణ జరుపుతున్నట్టు సమాచారం. డ్రగ్స్ పట్టుబడిన విషయంపై తమకు ఎలాంటి సమాచారం లేదని గచ్చిబౌలి పోలీసులు, శేరిలింగంపల్లి ఎక్సైజ్ సిబ్బంది చెబుతున్నారు. ఈ ఘటనకు ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.ఈ మధ్య కాలంలో హైదరాబాద్ లో విచ్చలవిడిగా డ్రగ్స్ పట్టుబడుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ సరఫరాపై ఉక్కుపాదం మోపుతున్నారు. చెక్ పోస్టులు, రాష్ట్ర సరిహద్దుల్లో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. ఎక్కడికక్కడ డ్రగ్స్ సరఫరాను కట్టడి చేస్తున్నారు. అయినా ఇలా అడపాదడపా డ్రగ్స్ పట్టుబడటం కలకలం రేపుతోంది.

# ప్రకృతి విపత్తి గురైన వారిని ఆదుకోవాలి

## తెలంగాణ శ్రీనివాస్ నాయక్

**అక్షిత ప్రతినిధి : నర్సంపేట**




నిన్న జరిగిన గాలి ,వాన దుమారం తో యావత్ తెలంగాణలో కొన్ని ప్రాంతాలలో ప్రకృతి విపత్తితో పంట పొలాలతోపాటు గుడిసెలు, రేకుల ఇండ్లు కొట్టుకుపోవడం తో రైతులు నిరుపేద గుడిశవాసుల బాధలు వర్ణాతీతం అని ఈరోజు నక్కలగుట్ట తండాలో నిరుపేద కూలి అయిన బాదావత్ బిల్యా ఇల్లు చూసి మరియు నాగారం గ్రామవాసి నాంపల్లి శ్రీనివాస్ ఇల్లు పూర్తిగా కూలిపోయిన దృశ్యం చూసి సామాజిక జాతీయ భావం గల ఉద్యమ నేత, నర్సంపేట కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి తెలంగాణ శ్రీనివాస్ నాయక్, నేరుగా పరామర్శించి చలించి పోయారు భీల్య భార్య చనిపోవడంతో ఉన్న కుమారుడు కూడా వికలాంగుడు అని, తక్షణమే మానవత దృక్పథంతో ఆ కుటుంబాలను ఆదుకోవాలని విన్నవించారు, ఈ నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్ల అర్హులుగా ఉన్నారని వీరిని పరిగణలకు తీసుకోవడంలో స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి, చొరవ చూపాలని తెలంగాణ శ్రీనివాస్ నాయక్ విన్నవించారు.

# ఈ నెల 24 న మహిళా ప్రాంగణంలో మామిడి తోట వేలం

## -ఖమ్మం మహిళా ప్రాంగణ అధికారిణి విజేత వేల్పుల

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం మహిళా ప్రాంగణం టేకులపల్లి క్యాంపస్ నందు గల మామిడి తోటలో మామిడికాయలు వేలం ఈనెల 24న ఉదయం జరగనున్నట్లు ఖమ్మం మహిళా ప్రాంగణ అధికారిణి విజేత వేల్పుల తెలిపారు. మామిడి తోట వేలంలో పాల్గొనే ఆసక్తి గలవారు పేర్లు నమోదు చేసుకొని ఈ నెల 24న హాజరుకావాలని కోరారు.ఇతర వివరములకు ఫోన్ నెం. 7660022512 నందుగాని లేదా నేరుగా మహిళా ప్రాంగణం టేకులపల్లి లోని ఆఫీసునందు గాని సంప్రదించగలరు.



# ప్రిన్సిపల్ ధర్మారెడ్డి కి అభినందనలు తెలిపిన విద్యార్థులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ దేశాయిపేటలో ఉన్న చంద్రకాంతయ్య మెమోరియల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ ప్రభుత్వ కళాశాలకు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపల్ ఏ ధర్మారెడ్డిని తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఘనంగా సన్మానించారు వారు గతంలో వైస్ ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న సమయంలో గొప్ప సేవలు అందించారని గతంలో ఉన్న ప్రిన్సిపల్ ఉద్యోగ విరమణ పొందడంతో ఇంచార్జ్ ప్రిన్సిపల్ గా ఉన్న ధర్మారెడ్డి ఫుల్ అడిషనల్ చార్జ్ ప్రిన్సిపల్ గా ఉన్నత విద్యాశాఖ నియమించడం పట్ల కళాశాల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేసి ప్రిన్సిపాల్ కు శుభాకాంక్షలు తెలిపారు. వారి హయాంలో కళాశాల ఇంకా దినదినాభివృద్ధి చెందాలని ఎంతో మంది పేద విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి గొప్ప పౌరులుగా తీర్చిదిద్దిన చరిత్ర ఈ కళాశాలకు ఉన్నదని గొప్ప మహనీయులు పనిచేసిన కళాశాలలో నూతనంగా ప్రిన్సిపల్ గా బాధ్యతలు చేపట్టిన ధర్మారెడ్డిని విద్యార్థులు కళాశాల సిబ్బంది అధ్యాపకులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు పాలడుగుల నికిత, జోత్స్న, మహతి, మనిచందన, అఖిల, మణికంఠ శ్రీకర్ సాయి అనిల్ ఉదయ్ కళాశాల సూపర్ అంటే జి శ్రీనివాస్ అధ్యాపకులు వరప్రసాద్ లైబ్రరీ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ తూర్పు జర్నలిస్టులకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి





## రిలే దీక్షలకు సంఘీభావం తెలిపిన వివిధ విద్యార్థి,ఉద్యోగ,కార్మిక రాజకీయ,పార్టీలు

వరంగల్, అక్షిత బ్యూరో:

తెలంగాణ ఉద్యమం లో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించిన జర్నలిస్టులకు ప్రభుత్వమే వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇఃడ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, గడువు పొడగించకుండా మంజూరు చేయాలని బుధవారం వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్టుల డబుల్ బెడ్ రూమ్ మంజూరు కోసం 3వ రోజు కొనసాగుతున్న దీక్ష లో భాగంగా బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కాకతీయ విశ్వ విద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా, తిరునహరి శేషు జర్నలిస్టులకు మద్దతు పలికారు ఈ సందర్భంగ డా,శేషు మాట్లాడుతూ వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని కోరుతూ ఇండ్ల ముందు నిరాహార దీక్ష చేపట్టారనీ వారికి మద్దతుగా బీసీ జేఏసీ మద్దతు ప్రకటించామని తెలిపారు జాప్యం చేయకుండా వెంటనే ఇళ్ల స్థలాలు, ఇల్లు మంజూరు చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వానికి వరంగల్ తూర్పు నియోజకవర్గం ప్రజాప్రతినిధులను కోరారు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న తమ కలలను నిజం చేస్తూ డబుల్ బెడ్ రూమ్ లను గత బిఅర్ఎస్ కేటాయించినా ఇండ్లు ఇవ్వలేకపోయారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఇన్ని రోజులు కావస్తున్న జర్నలిస్టులకు నీడ లేకపోయిందని విమర్శించారు జర్నలిస్టులకు ప్రజాలకు ప్రతినిధులకు మధ్యగా జరిగే సమాచారాన్ని తెలియపర్చే వారు జర్నలిస్టులు వారికి పేపర్ సంస్థ నుండి చాలీచాలని వేతనాలతో కుటుంబంతో జీవనాన్ని గడుపుతున్నారు ఇంటి అద్దె కట్టలేక నాన్న అవస్థలు పడుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్ట్ యొక్క సమస్యలను అర్థం చేసుకొని వారికి డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని కోరారు కార్యక్రమం లో సిపిఐ,(ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి అకినేపల్లి యాదగిరి,బిజెపి నాయకుడు వన్నాల వెంకట రమణ,డిప్యూటీ మేయర్, శమీమ్, మసూద్,కార్పొరేటర్ మరుపల్లి రవి, కేయు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎర్రబొజ్జు రమేష్ తూర్పు వర్కింగ్ జర్నలిస్టుల కు సంఘీభావం తెలిపారు.

# గావ్ చలో, బస్తి చలో అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న రవికుమార్ యాదవ్..

శేరిలింగంపల్లిఅక్షిత ప్రతినిధి..

ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో మూడోసారి ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం దేశ రాజకీయాల్లో, అభివృద్ధిలో పరావర్తన కొత్త శకానికి నాంది పలికే పక్రిలో భాగంగా రాష్ట్ర పార్టీ సూచన మేరకు గావ్ చలో - బస్తి చలో కార్యక్రమంలో బుధవారం లింగంపల్లి డివిజన్, ఆల్విన్ కాలనీ డివిజన్లో స్థానికంగా ఉన్నటువంటి ఆలయాల శుభ్రత, బస్తీ దవఖానలో ఉన్నటువంటి అసౌకర్యాలు, పాఠశాలలు, అంగన్వాడి సెంటర్లు , మరియు స్మశాన వాటికలు , సందర్శించి అక్కడ ఉన్నటువంటి సమస్యలను అధికారుల దృష్టికి ,రాష్ట్ర పార్టీ దృష్టికి తీసుకు వెళ్లే కార్యక్రమంలో పాల్గొని బూత్ అధ్యక్షుల ఇంటివద్ద భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరించారు. స్థానిక దళిత నాయకుని ఇంట్లో భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో గత పది సంవత్సరాలలో "వికసిత్ భారత్" దిశగా దేశ ప్రయాణం అమోఘమని తెలుపుతూ..కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ కేంద్రం తీసుకున్న వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు, వక్ఫ్ బోర్డ్ సవరణ, జీరో టాక్స్ పరిమితిని 12 లక్షల వరకు పన్ను చెల్లింపు దారులకు ఉపశయనం కల్పించడం వంటి దేశ సామాజిక సమీకరణాలను ప్రజలకు తెలిసే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో గావ్ చలో- బస్తీ చలో కార్యక్రమ ఇన్చార్జులు మణిభూషణ్, శాంతిభూషణ్ , ఎల్లేష్ నర్సింగ్ యాదవ్, నర్సింగ్ రావు, వెంకటస్వామి రెడ్డి, సీనియర్ నాయకులు రామరాజు, కేశవరావు, కిషోర్ ముదిరాజ్ నరేందర్ రెడ్డి నరసింహా చారి ,కుమార్ యాదవ్, కమలాకర్ రెడ్డి రమేష్, రామ్ రెడ్డి ,ఆంజనేయులు యాదవ్ ,రాయల్, గోవింద్, రాజు ,సందీప్ గౌడ్, సురేష్ ,ఎస్ కే చాంద్, అనిత, స్రవంతి, జ్యోతి, కవిత మొదలగు వారు పాల్గొన్నారు.



# రక్తదాన శిభిరం లో పాల్గొన్న వైద్యులు



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:

వైద్యం చేసి ప్రాణాలు నిలపాల్సిన వైద్యులే సాక్షాత్తు రక్తదానం లో పాల్గొని అందరికి ఆదర్శనంగా నిలిచారు. కొండాపూర్‌లోని జిల్లా ఆసుపత్రి లో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జి అనురాగిణి రెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ చంద్రకృష్ణ, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి ప్రవీణ్ ల సమక్షంలో వైద్యషిబ్బంది రక్తదాన శిబిరం నిర్వహించారు. రోగుల ప్రయోజనం కోసం అనేక మంది వైద్యులు మరియు సిబ్బంది రక్తదానం చేశారు. వైద్యసేవలు చేయాల్సిన వైద్యులే రక్తదానం చేయడం గొప్పవిషయం అని మెడికల్ సూపరిండెంట్ అనురాగిణి రెడ్డి అన్నారు.

# మృతుడి కుటుంబానికి దోకూర్ ప్రభాకర్ రెడ్డి ఆర్థిక సహాయం



కల్వకుర్తి అక్షిత ప్రతినిధి :

తలకొండపల్లి మండలం జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన సిరిసనగండ్ల రామయ్య బుధవారం మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న డోకూరి ప్రభాకర్ రెడ్డి దాహన సంస్కారాలకు 3000 వేల రూపాయలు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా మృతుడి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చంద్రారెడ్డి, అనంతరెడ్డి, తిరుమణి శ్రీనివాస్, పబ్బతి జంగయ్య, పసులజంగయ్య, మీసాల జంగయ్య, మీసాల పెంటయ్య, ఏ.యాదిరెడ్డి, కల్వకొల్లు శ్రీనివాస్,మీసాల బక్కయ్య పాల్గొన్నారు.

# గట్టి ఇప్పలపల్లి అంగన్వాడి కేంద్రాలలో సుప్రవైజర్ తిరుమల ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమం

కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :

రంగారెడ్డి జిల్లా ఆమనగల్ ప్రాజెక్టు వెల్జాల్ సెక్టార్ లోని గట్టిప్పలపల్లి గ్రామంలోని అంగన్వాడీ,1,2,3,%ఃడ% వీరన్న పల్లి కోరంతకుంట తండా, అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా బుధవారం చిరుధాన్యాలు ఆహార వంట ప్రదర్శన పెరుగుదల లోపంలోని తీవ్రత ఎస్ ఏ ఎం, ఎం ఏ ఎం గురించి వివరిస్తూ బాలమృతం లోని పోషక విలువల గురించి ప్రాముఖ్యతపై సమాజానికి అవగాహన కల్పించడానికి అంగన్వాడీకేంద్రాలలో నిర్వహించడం జరుగుతుంది అని వివరించిన సుప్రవైజర్ తిరుమల ఈ కార్యక్రమంలో డాక్టర్ సైదమ్మ, అంగన్వాడీ టీచర్లు స్వరూప కృష్ణవేణి, ఝాన్సీ, అన్నమ్మ, పుష్పలత,ఆశ వర్కర్లు, సునీత పాల్గొనడం జరిగింది.

# యాదమ్మ కుటుంబానికి 25 లక్షల రూపాయలు ఎక్స్, గ్రేషియా ప్రకటించాలి



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

సూర్యాపేట మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన 15 మంది వ్యవసాయ కార్మికులు ఆత్మకూర్ (ఎస్) మండలం బొప్పా%తీ%రం గ్రామానికి మిరపకాయలు ఏరటానికి వెళుతూ కోట పహాడ్ గ్రామంలో ప్రమాదవశాత్తు ఆటో బోల్తాబడ్డ ఘటనలో చనిపోయిన యాదమ్మ కుటుంబానికి ప్రభుత్వం 25 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించి, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించి ఆదుకోవాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. బుధవారం ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడి సూర్యాపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో మరణించిన యాదమ్మ మృతదేహాన్ని, గాయాల పాలై చికిత్స పొందుతున్న వ్యవసాయ కూలీలను ఐద్వా, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా మల్లు లక్ష్మిమాట్లాడుతూ సొంత గ్రామంలో పనులు లేకపోవడంతో వ్యవసాయ కార్మికులు పొట్ట పోషించుకునేందుకు సుదూర ప్రాంతాలకు ప్రతిరోజు ఆటోలలో ప్రయాణించటం మూలంగా రోడ్డు ప్రమాదం జరిగి వ్యవసాయ కార్మిక మహిళలు చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజు ఏదో ఒక జిల్లాలో ఈ ఘటనలు జరుగుతుందని అన్నారు. ఉదయం నాలుగు గంటలకు నిద్రలేచి ఆరు గంటలకే రైతుల భూముల్లో కూలి పని చేసుకొని రాత్రి వచ్చేవరకు ఏడు అవుతుందన్నారు. రెక్కల కష్టం మీద ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కార్మికులు రోడ్డు ప్రమాదాల మూలంగా చనిపోతున్నారని ఈ మరణాలు ప్రభుత్వ హత్యలేనని అన్నారు. ప్రభుత్వం కూలీలకు సొంత గ్రామాలలో ఉపాధి కల్పిస్తే ఇలాంటి ప్రమాదాలు జరిగేవి కాదన్నారు . వలసల నివారణ కోసం వచ్చిన ఉపాధి హామీని సక్రమంగా అమలు చేయకపోవడం, పని అడిగిన వారికి పని ఇవ్వకపోవడం చేసిన పనికి కూలి గిట్టుబాటు కాకపోవటం మూలంగా కూలీల సుదూర ప్రాంతాలకు కూలి పనుల కోసం వెళ్లడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా సూర్యాపేట మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన నిరుపేద వ్యవసాయ కార్మిక మహిళలు రోడ్డు ప్రమాదానికి గురయ్యారని అన్నారు. యాదమ్మ అనే కూలి మరణించగా. మరొక మహిళ పరిస్థితి విషమంగా ఉందన్నారు. మిగతా మహిళలకు తలకు, కాళ్లకు దెబ్బలు తీవ్రంగా తగిలాయన్నారు. దెబ్బలు తీవ్రంగా కలిగిన మహిళలకు ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కూలీలందరికీ మెరుగైన వైద్యం అందించి ప్రమాదం నుండి వారిని రక్షించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల భారి నుండి వ్యవసాయ కార్మికులను కాపాడాలి.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు సూర్యాపేట జిల్లాలో ప్రతిరోజు ఏదో ఒక గ్రామంలో వ్యవసాయ పనులకు వెళుతున్న ఆటోలు రోడ్డు ప్రమాదాలకు గురై మహిళ వ్యవసాయ కార్మికులు చనిపోతున్నప్పటికీ వాటిని నివారించడంలో ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. ఆటో ప్రమాదం వల్ల చనిపోయిన వ్యవసాయ కూలీలను పరిశీలిస్తే అందరూ నిరుపేద వ్యవసాయ కార్మికులేనని అన్నారు. రోడ్డు ప్రమాదం వల్ల చనిపోతున్న వారికి ప్రభుత్వం ఎలాంటి పరిహారం ఇవ్వకపోవడంతో వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కాడితే గాని డొక్కాడే వ్యవసాయ కార్మికుల బాధలు ప్రభుత్వానికి పట్టవా అని ప్రశ్నించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం కఠినమైన చర్యలు చేపట్టాలని కోరారు. మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లించి, తీవ్రంగా గాయపడిన వ్యవసాయ కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఆటో ప్రమాదం వల్ల చనిపోయిన వారికి, తీవ్ర గాయాల చికిత్స పొందుతున్న వారికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక నిధుల ద్వారా ఆర్థిక సహాయం అందించి కూలీలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆశలత, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు మల్లు నాగార్జున రెడ్డి, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోతున్న రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుంది



**వరంగల్, అక్షిత బ్యూరో:**

జిల్లా కలెక్టర్ లో బుధవారం సంగెం మండలం తిమ్మాపూర్ , గీసుకొండ మండలం మచ్చాపూర్ గ్రామాల్లో నేషనల్ గ్రీన్ హై వే నిర్మాణంలో భూమి కోల్పోయిన రైతులతో ఏర్పాటు చేసిన ఆర్బిటేషన్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ హైవే నిర్మాణం వలన వరంగల్ జిల్లా పారిశ్రామికంగా అభివృధి చెందుతుందని భవిషత్ లో హైద్రాబాదు రాజధాని తర్వాత రెండో రాజధానిలా వరంగల్లు ను చూడవచ్చని జిల్లా కలెక్టర్ అన్నారు. నేషనల్ హైవే ఆక్ట్ అనుసరించి రైతులకు న్యాయం చేయుటకు సిద్ధంగా ఉన్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, సంగెం తాసిల్దార్ రాజ్ కుమార్, గీసుకొండ తహసిల్దార్ రియాజ్ ఉద్దీన్ లు, సంబంధిత గ్రామ రైతులు పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కమిటి ఎన్నిక

**తిరుమలగిరి మండల కోఆర్డినేటర్ గా ఎర్ర యాదగిరి**

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

తిరుమలగిరి మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఈ రోజు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్, అభియాన్, మండల కోఆర్డినేటర్ గా తాటిపాముల గ్రామానికి చెందిన ఎర్ర యదగిరి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికకు సహకరించిన తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేల్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మండల అధ్యక్షులు ఎల్సోజ్ నరేష్ కు నా ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ తిరుమలగిరి మండల కోఆర్డినేటర్ గా నాపైన పెట్టిన బాధ్యతను ప్రజలలోకి తీసుకెల్లి జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్, కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో నిర్వహించి ప్రజలకు చేరే విధంగా కృషి చేస్తాను అని అన్నారు . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్, జిల్లా యువజన ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, తుంగతుర్తి నియోజక వర్గం యువజన సంఘం ఉపాధ్యక్షులు బాకీ సజ్జన్, మండల యువజన అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్, తుంగతుర్తి ప్రెస్ క్లబ్ ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య, మండల యువజన ఉపాధ్యక్షులు బో%శీ%డ్ల వంశీ, పేరాల నరేష్,వార్డు ఇన్చార్జి పత్తేపురం సుధాకర్, మల్లయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు నాయిని కృష్ణ, భాస్కర్, రామోజి,శ్రీనివాస్, కిషన్, గదరా బోయిన లింగయ్య, బిచ్చ నాయక్, గజ్జి లింగయ్య,రాకేష్, జటోతు మోహన్, లకుపతి,యాకయ్య,నరేష్ తదితరులు నాయకులూ పాల్గొన్నారు.



# కామ్రేడ్ యర్ర శ్రీకాంత్ కి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ తాతా మధు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఇటీవల అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించిన యర్ర శ్రీకాంత్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కామ్రేడ్ శ్రీకాంత్ సీపీఎం పార్టీకి చెందిన ప్రముఖ నాయకులుగా ప్రజల సమస్యలపై ఎల్లప్పుడూ పోరాడుతూ కమ్యూనిస్ట్ ఉద్యమం పట్ల కార్మికవర్గ పోరాటాల పట్ల వారు జీవితాంతం చూపిన నిబద్ధతను గుర్తుచేసుకున్నారు. వారి మరణం సిపిఎం పార్టీకి మరియు సమాజానికి తీరని లోటు అని తాతా మధు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండలం మాజీ జడ్పీటీసీ వర ప్రసాద్ నాయకులు ఇంటూరి శేఖర్ మల్లిదు వెంకన్న ధనాల శ్రీకాంత్ రవి నాయక్ ముక్కాల రాజేష్ లెనిన్ చౌదరి మాటేటి కిరణ్ యర్ర అప్పారావు ఎర్ర మల్లికార్జున్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ జలగం నగర్ లో ఖమ్మం జిల్లా సీనియర్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు యశోదమ్మ మనుమరాలి వివాహ కార్యక్రమం నాయుడుపేట లోని టీసివి రెడ్డి ఫంక్షన్ హాల్ నందు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బానోత్ భాస్కర్ కళ్లెం శేష్ రెడ్డి నవీన్ పాల్గొన్నారు.



# గోడౌన్ లను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

సూర్యాపేట జిల్లా కోదాడ లోని గోడౌన్ లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను రిజిస్టర్ లను తనిఖీ చేశారు.వేబ్రిడ్జి ను పరిశీలించారు.అలాగే కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా లేదా అనే అంశంపై కూడా ఆయన సందర్భంగా ఆరా తీశారు.గోదాముల్లో మిల్లర్లు అప్పగిస్తున్న సన్న బియ్యాన్ని ఎలా నిల్వ చేస్తున్నారు.ఈ సన్న బియ్యాన్ని పరిశీలించారు. హమాలీల సమస్యలను తెలుసుకున్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

### మాజి ఎమ్మెల్యే నరేందర్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

బుదవారం 33 డివిజన్ కు చెందిన పసునూరి వీరయ్య ప్రమాదవశాత్తు మరణించగా బిఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా నిమిత్తం వారి కుటుంబానికి రెండు లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేసిన వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ పాల్గొన్నారు.

## అనవసర శస్త్ర చికిత్సలు చేయొద్దు

### డా,సాంభశివరావు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు కట్రియాల,ఇల్లందు,వర్ధన్నపేట మండలం లో ఆయుష్మాన్ ఆరోగ్యం కేంద్రాలు ఆకస్మికంగా పర్యటించి వైద్యాధికారులను , వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించారు.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరినారు. అనవసరమైన శస్త్రచికిత్సలు చేయకుండా సాధారణ ప్రసావాలు జరిగేటట్లు ప్రోత్సహించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పల్లె దవఖాన డాక్టర్ కమల్ కిశోర్ , ఎల్డి కంప్యూటర్ నాగరాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా హక్కుల రక్షణ కమ్యూనిస్టుల బాధ్యత

**-ఆహారం ఇల్లు ఉపాధి విద్యా ఆరోగ్యం పింఛన్ హక్కులుగా ఉండాలి**

**-సీపీఐ(ఎం) 24వ మహాసభల తీర్మానాలపై పోరాటంతోనే శ్రీకాంత్ కు నివాళి**

**-ప్రతి దేశంపైనా ట్రంప్ నిర్ణయాల ప్రభావం. స్వేచ్ఛావాణిజ్యంపై ఆంక్షలు**

**-యర్రా శ్రీకాంత్ సంస్మరణ సభలో పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ప్రజా హక్కుల పరిరక్షణ కమ్యూనిస్టుల బాధ్యత అని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. మధురైలో ఇటీవల జరిగిన పార్టీ 24వ ఆలిండియా మహాసభల్లో ఆహారం ఇల్లు ఉపాధి విద్యా ఆరోగ్యం పింఛన్లను దేశంలోని ప్రతి పౌరుని హక్కులుగా చేయాలని తీర్మానించినట్లు తెలిపారు. ఈ తీర్మానాల అమలుకు ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ హక్కులు సాధనే పార్టీ జాతీయ మహాసభలకు ప్రతినిధిగా హాజరై మృతి చెందిన యర్రా శ్రీకాంత్ కు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఖమ్మంలోని త్రీటౌన్ బోస్ బొమ్మ సెంటర్లో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ సంస్మరణ సభకు బీవీ రాఘవులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ట్రంప్ నిర్ణయాల ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉందన్నారు. ప్రపంచ దేశాలకు 125 శాతానికి పైగా వాణిజ్యసుంకాన్ని మోపేందుకు సిద్దమయ్యాడన్నారు. గ్రీన్ కార్డులు, హెచ్1బీ వీసాలనూ రద్దు చేస్తున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. స్వేచ్ఛావాణిజ్యంపై ఆంక్షలు తెస్తున్నట్లు చెప్పారు. పార్టీ ఆలిండియా మహాసభల్లో ఇద్దరు కామ్రేడ్స్ గుండెపోటుకు గురైనట్లు తెలిపారు. వీరిలో ఒక్కరు కేరళ మాజీ మంత్రి మణి.ఆయన కోలుకున్నారని కానీ యర్రా శ్రీకాంత్ కోలుకుంటున్నట్టే కోలుకొని మృతి చెందటం బాధాకరమన్నారు. శ్రీకాంత్ మృతి పార్టీకి ఆయన కుటుంబానికి తీరని లోటని నివాళి అర్పించారు. దేశవ్యాప్తంగా గడ్డుస్థితులు ఉన్న నేపథ్యంలో విస్తృతంగా ఉద్యమాలు నిర్వహించాల్సిన సమయంలో శ్రీకాంత్ లాంటి ప్రజలతో మమేకమయ్యే లక్షణం ఉన్న కమ్యూనిస్టు మన నుంచి దూరం కావటం ప్రజా ఉద్యమాలకు తీరని నష్టమన్నారు.

**లేబర్ కోడ్ ల అమలును నిరసిస్తూ మే 20న సమ్మె**

నాలుగు లేబర్ కోడ్ లను మే నెల నుంచి అమలు చేస్తామని ప్రధాని మోడీ ప్రకటిస్తున్న నేపథ్యంలో వచ్చేనెల 20న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చామన్నారు. ఈ కోడ్ లు అమలైతే కార్మికులు తమ బెనిఫిట్స్ అన్నింటినీ కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. నూతన వక్ఫ్ చట్టాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఛత్తీస్‌గఢ్, బస్తర్ ప్రాంతాల్లో మావోయిస్టుల పేరుతో గిరిజనులను హతమారుస్తున్నారని తెలిపారు. గిరిజనులను తరమివేసి అటవీ సంపదను హస్తగతం చేసుకోవాలనే యోచనలో మోడీ ప్రభుత్వం ఉందన్నారు.

## కష్టాలొస్తే గుర్తొచ్చేది కమ్యూనిస్టులే : తమ్మినేని వీరభద్రం

ప్రపంచీకరణ ప్రక్రియలో భాగంగా ఆచరణలోకి తెచ్చిన స్వేచ్ఛా వాణిజ్యంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆంక్షల్లో భాగంగా పన్నులు విధిస్తున్నాడని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. అమెరికాకు పోటీగా మారిన సోషలిస్టు దేశం చైనాను నియంత్రించేందుకు ఆ దేశ ఎగుమతులపై ట్రంప్ 140% సుంకం విధిస్తున్నాడని తెలిపారు. 44వేల కోట్ల డాలర్ల చైనా ఉత్పత్తులపై పన్నులు విధించిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ పన్నులను ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు వ్యతిరేకిస్తున్నా ప్రధాని మోడీ నోరువిప్పటం లేదన్నారు. ప్రపంచ సెబబడిదారి విధానానికి అమెరికా నాయకత్వం వహిస్తుందన్నారు. బతుకే భారమయ్యే రోజులు రాబోతున్నాయి.. ఆ రోజు కాపాడేది కమ్యూనిస్టులేనని, కష్టమొస్తే కమ్యూనిస్టుల దగ్గరకు రావాల్సిందేనని తెలిపారు. మంత్రి పదవి ఇవ్వకపోతే సంగతి చూస్తామని సీఎంను హెచ్చరించే స్థితి వచ్చిందను, గీత దాటితే చర్యలు తప్పవని ముఖ్యమంత్రి పార్టీ శ్రేణులను హెచ్చరిస్తున్నారంటే గీత దాటే పరిస్థితులు వచ్చినట్టేగా అన్నారు. కాంగ్రెస్ చేసిన వాగ్దానాలు అమలు కావట్లేదన్నారు. ఖమ్మం జిల్లాలో పార్టీ విచ్చిన్న సందర్భంలో ఎర్రజెండాను కాపాడిన ధీరుడు యర్రా శ్రీకాంత్ అని పేర్కొన్నారు.

**అసమానతలపై ఉద్యమాలు : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

దోపిడీ అసమానతలను రూపుమాపటమే కర్తవ్యంగా ఉద్యమాలు నిర్వహించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. శాస్త్రీయ భావాలు పెంపొందుతున్న తరుణంలో మనువాద ధోరణులు, మూఢవిశ్వాసాలను పెంపొందించే శక్తులు పుట్టుకొస్తున్నాయన్నారు. అసమానతలు లేని సమాజం కోసం పోరాడాల్సిన దశలో అందరితో కలిసిపోయి ప్రజా మన్ననలు పొందిన నాయకుడు శ్రీకాంత్ దూరం కావలం నష్టదాయకం అన్నారు. ఇంకా ఈ సంస్మరణ సభలో పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సీహెచ్ బాబూరావు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, జూలకంటి రంగారెడ్డి. పోతినేని సుదర్శన్. బండారు రవికుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు బుగ్గవీటి సరళ, సగర మేయర్ పునుకొల్లు నీరజ, డాక్టర్ యలమందలి రవీంద్రనాథ్, జీవీ మాల్ అధినేత గుర్రం ఉమామహేశ్వరరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష, కార్యదర్శులు మెంతుల. శ్రీశైలం, చిన్నికృష్ణారావు మాట్లాడారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు వందన సమర్పణ చేశారు. సభ ప్రారంభానికి ముందు యర్రా శ్రీకాంత్ చిత్రపటానికి పూలమాలలు, పూలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మృతికి సంతాపంగా మౌనం పాటించారు. ఈ సభలో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ మాచర్ల భారతి బండి రమేశ్ కళ్యాణం వెంకటేశ్వర్లు బొంతు రాంబాబు మాదినేని రమేశ్ భూక్యా వీరభద్రం బండి పద్మ సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు భార్య యర్రా సుకన్య కుమారులు రంజిత్ శ్రవంత్ జ్ఞానేశ్ సోదరులు యర్రా రమేష్ యర్రా గోపి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

